# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త

మంగళవారం 13, ఫిబ్రవరి 2024 | 16 పేజీలు






## ఆయిల్‌ఫెడ్‌పై నేడు హైకోర్టులో విచారణ

16వ పేజీలో...

# పాలేరుకు పాకిన.. కేసుల పర్వం




## అక్రమాల తీగ లాగుతున్న పోలీసులు



**మరో ఇద్దరు నాయకులపై కేసులకు రంగం సిద్ధం..!**

**కాంగ్రెస్ నాయకుడినీ వదలని పోలీసులు**

**కార్యరూపం దాల్చిన పొంగిలేటి హెచ్చరికలు**

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:** పలు అక్రమాలకు సంబంధించి ఆరోపణలు ఎదుర్కొంటున్న నాయకుల అరెస్టు, కేసుల పర్వం పాలేరుకు పాకింది... కబ్జాలు, అక్రమ మట్టి తవ్వకాల అభియోగంతో ఇప్పటికే ఇద్దరు గులాబీ పార్టీ నాయకులను అరెస్టు చేసి కటకటాల వెనక్కు పంపారు... పాలేరులో ఏకంగా గుట్టలనే గుట్టు చప్పుడు కాకుండా అమ్మేసుకున్నారట... కోట్ల రూపాయల మట్టి అక్రమంగా అమ్ముకుంటుంటే, కాపలా కాసే శాఖ అధికారులు కళ్ళు ఎందుకు మూసుకున్నారు...! కొత్త ప్రభుత్వం వచ్చాక గుట్టలు అమ్మేసుకోవటం తప్పని తేల్చారు.. పాత ప్రభుత్వంలో ఇది తప్పని ఎందుకు అనిపించలేదు..! ఎమ్మెల్యే కంటే కూడా ఘాటు పదాలతో దూషణ భాషణలు చేసిన నేతలు ఉన్నారు... అలాంటి ఇద్దరు నేతలపై కేసులు బిగించేందుకు రంగం సిద్ధమైందట..

2 లో..



## సింగరేణి బొగ్గును కాజేసిన..

# దొంగలు

2 లో..



**అక్షరాల అర కోటి నల్ల బంగారం ఇటుక బట్టీలకు తరలింపు**

**ప్రభాతవార్త మణుగూరు నియోజకవర్గం:** సింగరేణి నిఘావ్యవస్థ కళ్ళు గప్పి... రైల్వే శాఖ అధికారులను బురిడీ కొట్టించి... సింగరేణి బొగ్గును దొంగలు దర్జాగా రాజ మార్గంలో కాజేశారు. కొద్దిపాటి తెలి వితేటలు రెండు పేపర్లపై అటు సింగరేణి, ఇటు దక్షిణ మధ్య రైల్వే అధికారుల సంతకాలు సేకరించి ఏకంగా రైల్వే కోల్ యార్డ్ నుంచి దొంగలు లారీలతో ఇటుక బట్టీలకు బొగ్గును తరలించి నచ్చిన రేటుకు అమ్మేసి భారీగా డబ్బు కూడబెట్టుకున్నారు.. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో చోటుచేసుకున్న ఈ భారీ బొగ్గు దొంగతనంపై స్థానిక సింగరేణి అధికారుల వద్ద పూర్తి సమాచారం ఉన్నప్పటికీ ఏమి తెలియనట్లు వ్యవహరిస్తున్నారు. ఏరియా నుంచి వివిధ ప్రాంతాల్లోని సింగరేణి బొగ్గు వినియోగదారులకు బొగ్గు రవాణా చేసే అతి పెద్ద వ్యవస్థగా

2 లో..



# సీన్ రివర్స్!


## రాముని సన్నిధికి రేవంత్‌రెడ్డి

**రాములోరి కళ్యాణానికి సీఎం హోదాలో ఉగాది రోజున సీఎంకు ఆహ్వాన పత్రిక**

**సెంటిమెంటు పునరుద్ధరణకు కాంగ్రెస్ శ్రీకారం**

**ఎలక్షన్ కోడ్ ఉంటే..??**

**భద్రాచలం ప్రభాతవార్త:** శ్రీరామనవమి వచ్చిందంటే సీఎం భద్రాద్రి రాముని కళ్యాణానికి వస్తాడా..? రాడా..?! అనే ప్రశ్నల హోరు..! గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో తొమ్మిదేళ్లుగా ఇదే తంతు సాగింది...! అయితే ఈ ఏడు రామయ్య కళ్యాణ ముహూర్తం ఖరారు కావడంతో మరోమారు సీఎం రాకపై చర్చ మొదలైంది...! అయితే ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది..! సీఎం రేవంత్ రెడ్డి రామయ్య కళ్యాణానికి రావటం ఖాయమన్న సెంటిమెంటును రేవంత్ రెడ్డి పునరుద్ధరించటం జరుగుతుందని పలువురు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు..! అయితే త్వరలో పార్లమెంట్ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో.. ఎలక్షన్ కోడ్ అమల్లోకి వచ్చే అవకాశం ఉండటం తో.. శ్రీరామనవమి సమయంలోనే కోడ్ అమల్లోకి వస్తే... పరిస్థితి ఏంటన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి..



## సత్తుపల్లిలో పామాయిల్

# మాఫియా

**సత్తుపల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** ఫామాయిల్ వ్యాపారం చేస్తున్న ఆయిల్‌ఫామ్ మాఫియాను ఎట్టకేలకు పోలీసులు పట్టుకొని గుట్టు రట్టు చేశారు. సత్తుపల్లి పరిసర ప్రాంతం, మేడిశెట్టి వారి ప్రాంతం వద్ద ఆయిల్‌ఫామ్ మాఫియా గత కొంత కాలం నుండి అశ్వారావుపేట మరియు ఆంధ్రా వైపు ఫామాయిల్ ఫ్యాక్టరీల నుండి ట్యాంకర్ల ద్వారా హైదరాబాదుకు తరలిస్తున్న వాహన ట్యాంకర్‌లు నిర్మానుషంగా ఉన్న ప్రదేశాలలో ఆయిల్ మాఫియా





2వ పేజీలో...

**గుట్టు రట్టు చేసిన పోలీసులు**

**రూ. 1లక్షా 40 వేల విలువైన పామాయిల్ స్వాధీనం**

**పోలీసుల అదుపులో వ్యాపారస్థులు, వాహన డ్రైవర్**

## పాలేరుకు పాకిన కేసుల పర్వం...!

**(మొదటి పేజీ తరువాయి..)**

కబ్జాలు, అక్రమ మట్టి విక్రయాలు వంటి నేరాలకు పాల్పడిన వారు ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదు అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేసిన హెచ్చరికలు కార్యరూపం దాల్చుతున్నాయి. ఇటు ఖమ్మం నగరంలో కబ్జాలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా కన్నెర్ర చేస్తూ ఘాటు వ్యాఖ్యలే చేశారు. కబ్జాలపై చర్యలు తీసుకోవడంలో భాగంగా ముందుగా గులాబీ పార్టీ ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజును అరెస్టు చేసి జైలుకు పంపారు. ఒక కాంగ్రెస్ నాయకుడిపై కూడా కబ్జాల అభియోగంతో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇంకా కొన్ని కబ్జాలను అధికారులు, కొంతమంది కాంగ్రెస్ కార్పొరేటర్లు కలిసి తొలగించి, తిరిగి ఆయా స్థలాలను స్వాధీనం చేసుకున్నారు. ఖమ్మంలో మొదలైన కేసుల నమోదు, అరెస్టుల పర్వం పాలేరు నియోజకవర్గానికి పాకి, అక్కడ కూడా ఇంటూరు శేఖర్ అనే గులాబీ పార్టీ నాయకుడిని అరెస్టు చేసి జైలుకు పంపారు. అదే నియోజకవర్గానికి చెందిన మరో ఇద్దరు నాయకులపై కేసులు నమోదు చేసేందుకు రంగం సిద్ధమైనట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. అందులో ప్రధానంగా ఖమ్మం రూరల్ మండలం నాయకుడిపై కేసు నమోదుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఒక గులాబీ పార్టీ నాయకుడు హైవే కాంట్రాక్టర్‌కు కోట్ల రూపాయలు విలువచేసే అక్రమ మట్టి తోలకం కోసం ఒక గుట్టనే గుట్టుగా అమ్మినట్లు ఆరోపణలు వచ్చాయి. దానిపై సమగ్ర విచారణ జరిపి కేసు నమోదు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. అదే నియోజకవర్గానికి చెందిన మరో గులాబీ పార్టీ నాయకుడు అప్పటి ఎమ్మెల్యేకు అత్యంత సన్నిహితులుగా ఉన్న వారిలో ఒకరైన నాయకుడు, తన సొంత గ్రామానికి పక్కనే ఉన్న మరో గ్రామానికి చెందిన ఒక రైతు పొలంలో, రెండు ఎకరాలు కబ్జా చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉండగానే సదరు నాయకుడిపై బాధిత రైతు అనేకసార్లు తన పొలం కబ్జా చేశారంటూ ఫిర్యాదు చేసినప్పటికీ, ఇటు పోలీసులు కానీ, అటు రెవెన్యూ అధికారులు కానీ స్పందించలేదని బాధితుడు పేర్కొంటున్నాడు. కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సదరు నాయకుడిపై బాధితుడు అదే ఫిర్యాదు చేసి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వద్ద తన ఆవేదనను వెలిబుచ్చినట్లు తెలిసింది. దీనిపై సమగ్ర విచారణ జరిపి కబ్జా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆ నాయకుడుపై కూడా కేసు నమోదుకు అంతా సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.

ఇక ఖమ్మం రూరల్ మండలం ముఖ్య నాయకుడు రాజకీయంగా పలుకుబడి కలిగిన వ్యక్తి. అప్పటి ఎమ్మెల్యేకి అత్యంత సన్నిహితంగా ఉన్న నాయకుడుపై కూడా కేసు నమోదుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. సదరు నాయకుడిపై పలు ఆరోపణలు ఉన్నప్పటికీ, దేవాదాయ శాఖలో ఉద్యోగిగా ఉన్న ఒక మహిళను ఆయన గతంలో దుర్భాషలాడాడని ఆరోపణలు ఉన్నాయి. తనను ఆవేదనకు గురి చేసే విధంగా సదరు నాయకుడు తనపై దుర్భాషలాడాడని అప్పట్లోనే సదరు ఉద్యోగిని ఆత్మహత్యాయత్నం కూడా చేసింది. అతనిపై పోలీసులకు ఫిర్యాదు ఇస్తే వారు పట్టించుకోలేదని ఆ మహిళా ఉద్యోగిని ఇటీవలే రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డిని స్వయంగా కలిసి వివరించింది. దీంతో సదరు నాయకుడిపై మళ్ళీ ఆ కేసును తెరమీదకు తెచ్చి కేసు నమోదు చేస్తారనే ప్రచారం జోరుగా సాగుతోంది..

**-గుట్టలు మాయమవుతుంటే కాపలా శాఖ కళ్ళు మూసుకుందా..!**

కొత్త ప్రభుత్వం వచ్చాక నిబంధనలకు విరుద్ధంగా గుట్టలకు గుట్టలే హైవే కాంట్రాక్టర్‌కి కొందరు అమ్మేసుకున్నారని కేసులు నమోదు చేస్తున్నారు. కోట్ల విలువైన మట్టిని అక్రమంగా, విక్రయించారని ఆధారాలతో సహా నిరూపించే ప్రయత్నాలు చేస్తున్నారు. మరి గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉండగా ఈ వ్యవహారంపై మైనింగ్ శాఖ అధికారులు గానీ, రెవెన్యూ అధికారులు కానీ ఎందుకు అంత చురుగ్గా పనిచేయలేకపోయారు..! అక్రమాన్ని అడ్డుకోకుండా వీరి చేతులు ఎవరు కట్టేశారు..! ఇప్పుడు తప్పుని తేల్చి జైలుకు పంపుతున్నారు కదా.. అప్పుడు ఇదే తప్పు ఒప్పుగా ఎలా కనిపించింది అనే అంశంపై, అధికారుల చిత్తశుద్ధిపై సర్వత్రా చర్చ జరుగుతోంది.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలతో అధికార యంత్రాంగం కదిలింది. నిజంగా అక్రమాలు జరిగాయా, లేక పవర్ పాలిటిక్స్ అంటారా, తమ పార్టీ నాయకుల అరెస్టు ముమ్మాటికి రాజకీయ కక్ష సాధించేనని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ రావు ఇటీవల ఆరోపించారు. అలాంటిది ఏమి లేదు, వారు చేసిన అక్రమాలు రుజువు అవుతున్నందునే వారు కటకటాల వెనక్కు వెళుతున్నారని అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు పేర్కొంటున్నారు. ఇటు పార్లమెంట్ అటు స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ అక్రమ మట్టి తోలకాలు, కబ్జాలు అధికార దుర్వినియోగం వంటి ఆరోపణలతో కేసుల నమోదు, అరెస్టుల పర్వం కొనసాగుతుండటం జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది.

## రామాలయం ఈవో బదిలీ

**-కీసర ఆర్డీవోగా నియామకం**

ప్రభాతవార్త, భద్రాచలం :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా పనిచేసిన ఎల్.రమాదేవి బదిలీ అయ్యారు. కీసర ఆర్డీవోగా నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం తెలంగాణ ప్రభుత్వం నుండి అధికారిక జీవో విడుదలైంది. దేవస్థానం కార్యనిర్వహణా ధికారిగా ఎల్.రమాదేవి సంవత్సరం కాలం పాటు పనిచేశారు. విధి నిర్వహణలో ఆమె ముక్కుసూటిగా వ్యవహరించారన్న ప్రచారం ఉంది. ఆలయ నిర్వహణలో అనేక సంస్కరణలు చేపట్టారు. దేవస్థానం ఆలన పాలనలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కొందరు ఉద్యోగులపై కూడా కొరడా ఝులిపించారు. ఆలయం ఆదాయం కూడా ఈవో రమాదేవి పెంచారు. ఏప్రిల్‌లో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు ఉన్న నేపథ్యంలో అకస్మాత్తుగా ఈవోపై బదిలీ వేటు వేయడం పలువురిని ఆశ్చర్యపరిచింది. ఎన్నికల నేపథ్యంలో బదిలీలు జరిగాయా ...? బదిలీ వెనుక మరి ఏదైనా రాజకీయ కోణం దాగి ఉందా ..? తెలియాల్సి ఉంది.

## సింగరేణి బొగ్గును కాజేసిన దొంగలు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఉన్న దక్షిణ మధ్య రైల్వేకు సింగరేణి సంస్థకు ఉన్న ఒప్పందం దొంగల పాలిట కల్పతరువుగా మారింది. మణుగూరు రైల్వే స్టేషన్ వద్ద సింగరేణి సంస్థ వ్యాగన్ లోడింగ్ కోసం కోల్ యార్డ్ ఏర్పాటు చేసుకుంది. ఈ యార్డుకు ఏరియాలోని వివిధ గనుల నుంచి లారీల ద్వారా బొగ్గు రవాణా చేసి యార్డులో నిలువ చేస్తారు. సదరు యార్డ్ నుంచి వినియోగదారుల అవసరాలకు మేరకు వ్యాగన్ లోడింగ్ జరుగుతుంది. ఇందుకు గాను సింగరేణి వినియోగదారులు అనేక రవాణా అనుమతులు, యార్డ్ లీజ్‌కు సంబంధించి పలు లావాదేవీలు జరుగుతూ బొగ్గు నిల్వలకోసం పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు ఉంటాయి. రైల్వే యార్డ్‌కు మణుగూరు ఏరియాలోని గనుల వద్ద నుంచి బొగ్గు తరలించే టెండర్ ఇటీవల ముగిసింది. దీనితో వ్యాగన్ లోడింగ్ కూడా రైల్వే యార్డ్ వద్ద నిలిచింది. ఈ క్రమంలో వ్యాగన్ లోడింగ్ తిరిగి ప్రారంభించడానికి సిద్ధంగా గత కాంట్రాక్టర్ తోలి ఉంచిన బొగ్గుపై దొంగల కళ్ళు పడ్డాయి. సదరు బొగ్గును అశ్వాపురం మండలంలోని మిట్టగూడెం, గొందిగూడెం, తుమ్మల చెరువు ప్రాంతాల్లో ఓ పరిశ్రమగా మారిన ఇటుక బట్టీలకు రవాణా చేసేందుకు దొంగలు ఒప్పందం కుదుర్చుకున్నారు. రైల్వే యార్డ్ అటవీశాఖకు అతి సమీపంలో ఉండటంతో ఓ అటవీశాఖ ఉద్యోగి ఎంతో చాకచక్యంగా తన తెలివికి పదును పెట్టి యార్డ్ లోపలికి వెళ్లేందుకు గ్రావెల్ తొలకాల పేరుతో అనుమతులు సృష్టించి ఏకంగా 30 లారీల బొగ్గును ఇటుక బట్టీలకు తరలించి సొమ్ము చేసుకున్నారు. రైల్వే యార్డ్‌లో బొగ్గు జి15 గ్రేడ్ కోల్‌గా సమాచారం. టన్ను జి 15 బొగ్గు సింగరేణి నిర్ధారిత మార్కెట్ ధర రూ.5వేలు కాగా ఒక్కో లారీ ద్వారా సుమారు 25 టన్నుల బొగ్గును దొంగలు బట్టీలకు చేర్చటం మూలంగా రూ.1.75 లక్షలు పొగుచేసుకున్నారు. దొంగతనం జరిగిన మొత్తం బొగ్గు అక్షరాల అరకోటి పైగా ఉండవచ్చు అని తెలుస్తుంది. బొగ్గు దొంగతనం గురించి సమాచారం సేకరిస్తున్న సందర్భంగా బట్టి వ్యాపారులు సదరు దొంగ బొగ్గు గురించి తెలిపిన విషయాలు చాలా ఆసక్తికరంగా ఉన్నాయి. అమ్మిన వాళ్ళని, దొంగతనం చేసిన వాళ్ళని వదిలి డబ్బులిచ్చి కొన్న మా దగ్గరకు వచ్చి ఫోటోలు తీయటం బహిరంగమే సింగరేణి, రైల్వే, ఫారెస్ట్ శాఖల్లో అందరి పాత్రతోనే బొగ్గు బట్టీలకు వచ్చి చేరిందని బట్టి వ్యాపారులు పేర్కొనడం గమనార్హం. ఈ వ్యవహారంలో తేలుకుట్టిన దొంగలా వ్యవహరిస్తున్న సింగరేణి బొగ్గు దొంగతనానికి ఉపయోగించిన రెండు లారీలపై మణుగూరు ఏరియాలో బొగ్గు లోడింగ్ నిషేధిస్తూ నిర్ణయం తీసుకుని చేతులు దులుపుకున్నట్లు తెలిసింది. ఇటుక బట్టీలపై దాడులు జరిపితే భారీగా సింగరేణి బొగ్గు నిల్వలు పట్టుబడటమే కాదు దొంగల గుట్టు రట్టు అవుతుందని పలువురు పేర్కొంటున్నారు.

## సీన్ రివర్స్...!

**(మొదటి పేజీ తరువాయి..)**

రాముని సన్నిధికి రేవంతుడు.. భద్రాచలంలో జరిగే శ్రీరామనవమి దేశవ్యాప్త కొలమానం అంటారు. ఇక్కడ రామయ్య కళ్యాణం జరిగిన తరువాతనే మిగతా ప్రాంతాల్లో జరుపుతారు. భద్రాద్రిరాముని కళ్యాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరు కావడం, ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించడం తరతరాలుగా వస్తున్న సంప్రదాయం. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 2015లో భద్రాచలంలో జరిగిన రాములోరి కళ్యాణంకు హాజరయ్యారు. ఆ తర్వాత సంవత్సరం నుంచి హాజరుకాకుండా దేవాదాయ ధర్మాదాయ శాఖ, ఇతర మంత్రులను పంపుతూ వచ్చారు. సమాఖ్య ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం భద్రాద్రి రాముని కళ్యాణానికి దాదాపు ముఖ్యమంత్రులు హాజరైన సందర్భం ఉంది. గత తొమ్మిదేళ్లుగా తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ రామయ్య కళ్యాణానికి హాజరు కాకపోవటంపై భక్తుల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమైంది. భక్తుల అభిప్రాయాలను సీఎం కేసీఆర్ ఏమాత్రం పట్టించుకోలేదు. అయితే ఈసారి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి నియమితులు కావడం త్వరలో భద్రాద్రిలో రామయ్య కళ్యాణం జరగనున్న నేపథ్యంలో సీఎం హోదాలో తొలిసారిగా భద్రాద్రి రామయ్య కళ్యాణానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరవుతారన్న ఆశాభావం వ్యక్తం అవుతోంది. ఏప్రిల్ 17న రాములోరి కళ్యాణం, ఏప్రిల్ 18న శ్రీరామ పట్టాభిషేకం ఈ ఏడాది జరిపేందుకు వేద పండితులు ముహూర్తం నిర్ణయించారు. ఇటీవల ఎన్నికల సందర్భంలో రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారం అనంతరం భద్రాద్రి రామున్ని దర్శించుకోవడం జరిగింది. అయితే ఈసారి జరిగే రామయ్య కళ్యాణానికి రేవంత్ రెడ్డి వస్తారన్న ప్రచారం ఊపందుకుంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీఎం హాజరు కాకపోవటం అనే అపవాదును కాంగ్రెస్ ప్రభుత్వం తొలగించుకుంటుందని పలువురు చర్చించుకోవడం మొదలైంది.

**-ఉగాది రోజున సీఎంకు ఆహ్వాన పత్రిక**

భద్రాచలంలో జరిగే శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు సంబందించి ఆహ్వాన పత్రికను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అధికారులు అందజేయనున్నారు. శ్రీరామ పట్టాభిషేకానికి హాజరు కావాల్సిందిగా రాష్ట్ర గవర్నర్‌ను కోరనున్నారు. ఈ ఏడాది నిర్వహించాల్సిన శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు సంబంధించి వివిధ పనులు చేపట్టుటకు గాను టెండర్ల ప్రక్రియ జరుగుతోంది. ఈ ఏడాది ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో తొలి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటం, అందులోనూ ఉభయ ఖమ్మం జిల్లాలకు చెందిన ముగ్గురు మంత్రులు ఉండటం.. ఈ ఉత్సవాలను గతం కంటే వైభవంగా జరిపేందుకు ప్రభుత్వం సమాలోచనలు చేస్తోంది. అయితే త్వరలో పార్లమెంట్ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. శ్రీరామనవమి సమయ వేళల్లోనే.. ఒకవేళ ఎన్నికల కోడ్ వస్తే.. సీఎం హోదాలో రేవంత్ రెడ్డి హాజరవుతారా..?! లేదా అన్నది ప్రశ్నార్ధకమే.

## సత్తుపల్లిలో పామాయిల్ మాఫియా

**(మొదటి పేజీ తరువాయి..)**



ముఠా ట్యాంకర్ల ద్వారా అక్రమంగా డ్రమ్ములలో నింపుకొని చుట్టు పక్కల ప్రాంతాల్లోని వ్యాపారస్థులకు అక్రమంగా అమ్ముకొని లక్షలాది రూపాయలను ఆయిల్ మాఫియా వ్యాపారం మూడు పూలు, ఆరుకాయలుగా కొనసాగుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. అ శ్వారావుపేట మరియు జంగారెడ్డి, సీతానగరం ఫామాయిల్ ఫ్యాక్టరీల నుండి రిఫైండ్ అయిన ఫామాయిల్‌ను ట్యాంకర్ల ద్వారా హైదరాబాదుకు నిత్యం రవాణా జరుగుతుంటుంది. ఇట్టి ట్యాంకర్ల నుండి సత్తుపల్లికి చెందిన ఆయిల్ మాఫియా ముఠా గత కొంత కాలంగా సత్తుపల్లి ఊరు బయట మరియు మేడిశెట్టివారిపాలెం వద్ద ట్యాంకర్ల డ్రైవర్ వద్ద అతి తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ మొత్తంలో చుట్టుపక్కల గ్రామాల్లోని వ్యాపారస్థులకు ఈ ఆయిల్‌ను వ్యాపారస్థులకు అమ్ముకొని లక్షలాది రూపాయాల ఆదాయం గడిస్తున్నట్లు ముఠాపై ప్రచారం జరుగుతుంది.

ఈ ఫామాయిల్‌ను కొందరు మాఫియా ముఠా అడ్డ దారుల్లో ట్యాంకర్ల నుండి అక్రమంగా డంప్ చేస్తూ లక్షలాది రూపాయలు దండుకుంటున్నారు.సత్తుపల్లి, తాళ్లమడ, మేడిశెట్టి వారి పాలెం, ఆడ్దరోడ్డు ప్రాంతాల్లో పై ఫ్యాక్టరీల నుండి ప్రతి రోజు రాత్రి, పగలు అనే తేడా లేకుండా వందలాది ఆయిల్ ట్యాంకర్లు వస్తుంటాయి. ఇట్టి ట్యాంకర్ల నుండి ఆయా ప్రదేశాలలో డ్రమ్ముల్లో నింపుకొని పెద్ద ఎత్తున ఆయిల్‌మాఫియా దందా జరుగుతున్నట్లు వెల్లడవుతుంది.

**ఫామాయిల్ మాఫియా గుట్టు రట్టు :**

సత్తుపల్లి ఎస్ఐ వెంకట రాజు తన సిబ్బందితో సత్తుపల్లి సమీప హనుమాన్ సెంటర్ వద్ద సోమవారం ఉదయం వాహన తనిఖీలు చేస్తుండగా, అశోక్ లైలాండ్ వాహనాన్ని అదుపులోకి తీసుకొని చెక్ చేయగా, అక్రమంగా ఫామాయిల్ రవాణా అవుతున్నట్లు పోలీసులు తెలుసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... వాహన తనిఖీలు చేస్తుండగా పట్టుబడిన వ్యాన్‌లో 15 ఫామాయిల్ డ్రమ్ములు లభ్యం కాగా, వీటి విలువ రూ. 1 లక్షా 40 వేలు ఉంటుందని, ఈ ఫామాయిల్‌ను రవాణా చేస్తున్న సత్తుపల్లికి చెందిన గాదె సురేష్ మరియు వేంసూరుకు చెందిన డ్రైవర్ అమీర్‌పాషా వీరితో పాటు ఐదుగురు కూలీలను కూడా అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు. వీరిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా, ఫామాయిల్ ఫ్యాక్టరీల నుండి వచ్చే లారీ ట్యాంకర్ల డ్రైవర్ల వద్ద తక్కువ రేటుకు కొనుగోలు చేసి హైదరాబాదులో ఎక్కువ రేటుకు అమ్ముకుంటున్నామని వివరించినట్లు ఎస్ఐ తెలిపారు.

## కలివేరు గ్రామంలో వైద్యశిబిరం



చర్ల, ప్రభాతవార్త :
చర్ల మండలం సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఉన్న కలివేరు గ్రామంలో వైరల్ జ్వరాలు, కాళ్ళ నొప్పుల కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయని డా.దివ్యనయన ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమతెరలు తప్పనిసరిగా కట్టుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని త్రాగాలను గ్రామంలో ఇంటి, ఇంటికి తిరుగుతూ అవగాహన కల్పించారు. 8 మందికి రక్త పరీక్షలు నిర్వహించి, 55 మందికి సాధారణ వ్యాధులకు మందులు అందజేయడం జరిగింది. ఈ శిబిరంలో డీపీఎంవో సత్యనారాయణ, హెచ్ఈవో బాబురావు, హెల్త్ అసిస్టెంట్లు వేణు, సుజాత, విజయలక్ష్మి, ఆశాలు ఉమాదేవి, లక్ష్మీబాయి, అనూష, వరలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి సోడి స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన భక్తరామదాసు జయంతోత్సవాలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం రామాలయంలో శ్రీభక్త రామదాసువారి 391వ జయంతి ప్రయుక్త వాగ్గేయకారోత్సవాలు సోమవారం అంగ రంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఐదు రోజుల పాటు నిర్వహించే ఈ ఉత్సవాలలో మొదటి రోజున వేలాదిమంది భక్తులు భద్రాచల గిరి ప్రదక్షణ నిర్వహించారు. తదుపరి భక్త రామదాసు విగ్రహానికి పలు పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్త రామదాసు సంతతికి చెందిన కంచర్ల శ్రీనివాస్, నాగలక్ష్మి దంపతులకు శ్రీస్వామి వారి పూలదండలు సమర్పించి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం చిత్రకూట మండపంలో వివిద రాష్ట్రాల నుండి వచ్చిన సంగీత విద్వాంసులు మల్లాది వంశస్తులు భక్త రామదాసు రచించిన నవరత్న కీర్తనలు గోష్టిగానం చేశారు. ఈ కార్యక్రమంలో పలు సంగీత విద్వాంసులు, శాస్త్రీయ సంగీత కళాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తజనం అదిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీసీతారామ సమేత లక్ష్మణ స్వామి వారికి పూల అలంకరణతో నిత్యకళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి ,అర్చక స్వాములు, సిబ్బంది పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

## -సమ్మె నోటీసు ఇచ్చిన వీవోఏలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 15న జరిగే దేశవ్యాప్త సమ్మె గ్రామీణ భారతబంద్‌ను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి జీ.పద్మ పిలుపునిచ్చారు. సీఐటీయూ ఆధ్వర్యంలో సెర్ప్‌లో పనిచేస్తున్న వీవోఏలు సోమవారం ఏపీఎం హేమంతినికి సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకురాలు జీ.పద్మ, సెర్ప్ వీవోఏల సంఘం జిల్లా నాయకుడు వెంకటేష్ మాట్లాడుతూ .. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని, కార్మికుల యొక్క సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని, ప్రైవేటు సంస్థలకు, ప్రైవేటు యజమానులకు, కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మిక చట్టాలను కాలరాస్తుందని వారు దుయ్యబట్టారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 33 కార్మిక చట్టాలను యధావిధిగా అమలు చేయాలని, ఐకేపీలో వీవోఏలుగా పనిచేస్తున్న వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సెర్ప్ సంస్థ నుండే నేరుగా జీతాలు వీవోఏ ఎకౌంట్‌లలో వేయాలని, కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ, పీఎఫ్, రిటైర్డ్‌మెంట్ సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా 16న జరిగే సమ్మెలో వీవోఏలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీవోఏల నాయకులు కృష్ణవేణి, కుమారి, అరుణ, నాగవేణి, శ్యాం, వెంకట్, వెంకటలక్ష్మి, పాల్గొన్నారు.

## వ్యాన్‌బోల్తా 12 మందికి గాయాలు

కరకగూడెం,ప్రభాతవార్త:
మేడారం జాతరకు వెళుతున్న మారుతిసుజుకి ఈకో వాహనం సోమవారం కరకగూడెం మండలం మేతె గ్రామం ములమలుపు వద్ద అదుతప్పి బోల్తా పడింది ఈ ప్రమాదంలో 12 మందికి స్వల్ప గాయాలు అయ్యాయి క్షతగాత్రులను 108 వాహనంలో కరకగూడెం ప్రభుత్వాసుపత్రికి తరలించారు..

## విద్యార్థులు చదువులో బాగా రాణించాలి: శ్రీనివాసరావు



వైరా, ఫిబ్రవరి12,ప్రభాతవార్త:
లయన్స్‌క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు ఆధ్వర్యంలో పర్చుల్ డిఎస్‌ఏ సొసైటీ వారి సహకారంతో ద్వారకానగర్‌కు చెందిన నిరుపేద మహిళ భవానికి కుట్టుమిషన్‌ను వైరా ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో చిత్తలూరు శ్రీనివాసరావు, డాక్టర్ సుధా దంపతులు చేతుల మీదుగా పంపిణీ చేయడమైంది. అనంతరం 28 మంది విద్యార్థిని, విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5వేలు చొప్పున రూ.1.40లక్షల చెక్కులను తల్లిదండ్రుల సమక్షంలో పంపిణీ చేస్తూ వారు మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు చదువులో బాగా రాణించాలని, తద్వారా తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకొని రావాలని, భవిష్యత్తులో ఉన్నతమైన స్థానంలో ఉండాలని ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని కష్టపడి ఇష్టంగా చదువుకోవాలని, జీవితంలో స్థిరపడిన అనంతరం కన్నతల్లి మాతృభూమిని మరవరాదని అన్నారు. మరొక కార్యక్రమంలో ఉన్నత పాఠశాల నందు ఈ పోడియంను ప్రధానోపాధ్యాయులు జి.మాధవరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు, డిఎస్‌ఏ సొసైటీ సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యత జాతీయ మహాసభలను జయప్రదం చేయండి



తల్లాడ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త
మార్చి 3, 4, 5 తేదీలలో ఖమ్మంలో జరిగే మూడు విప్లవ కమ్యూనిస్టు పార్టీల ఐక్యత జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ ఖమ్మం జిల్లా నాయకులు ఎస్‌కె. లాల్‌మియా విజ్ఞప్తి చేశారు. సోమవారం పినపాక గ్రామంలో పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ తొలిసారిగా మూడు విప్లవ పార్టీలు కలిసి సభలు నిర్వహిస్తున్నాయని, పలు అంశాలను మహాసభల్లో చర్చించనుండటం జరుగుతుందని వెల్లడించారు. ప్రతిష్టాత్మకంగా సభ ఏర్పాట్లు జరుగుతున్నాయని వామపక్ష భావాలు కలిగిన నాయకులతో పాటు పార్టీల కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నానయ్య, మోదీన్‌షా, జాని, రంజాన్, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

## విద్యుత్‌ఘాతానికి గురైన రైస్‌మిల్ దగ్ధం

## దగ్ధమైన 8వేల బస్తాల ధాన్యం



అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:
మండల పరిధిలోని వినాయకపురం గ్రామంలో గల ఓ రైస్‌మిల్‌లో ప్రమాదవశాత్తు విద్యుత్‌ఘాతానికి గురై రైస్‌మిల్ దగ్ధమైంది. గ్రామంలో గల శ్రీసాయిరామ్ రైస్‌మిల్‌లో ఆదివారం అర్ధరాత్రి ప్రమాదవశాత్తు విద్యుత్‌షార్ట్ సర్క్యూట్ కావడంతో అగ్నిప్రమాదం జరిగింది. మంటలు ఎగిసి పడటంతో గమనించిన స్థానికులు పోలీసులు, ఫైర్ సిబ్బందికి ఫోన్ చేయడంతో సంఘటనా స్థలానికి ఫైర్ సిబ్బంది చేరుకొని మంటలు వ్యాపించకుండా అదుపు చేశారు. కాగా ఈ ప్రమాదంలో దాదాపు 8వేల బస్తాల ధాన్యం కాలిపోవడంతో దాదాపు రూ.10లక్షల వరకూ ఆస్తినష్టం జరిగి ఉండవచ్చునని ఫైర్ ఆఫీసర్ చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. కాగా ఫైర్ సిబ్బంది చెన్నారావు, సింగరాజు, వెంకటకృష్ణ మంటలను అదుపు చేసిన వారిలో ఉన్నారు.

## మనో వేదనకు గురై హోంగార్డు మృతి

### కుమారుని మరణం జీర్ణించుకోలేకనే బలవన్ మరణం

కారేపల్లి,ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :





సింగరేణి మండలం కొత్తతండా పంచాయితీ డోలమైట్ మైన్ టౌన్‌షిప్ యందు హోంగార్డుగా పనిచేస్తున్న తిరునగిరి నాగేశ్వర సూర్య (56) తను నివసిస్తున్న ఇంటిలో ఫ్యానుకు ఉరేసుకుని ఆదివారం రాత్రి సమయంలో ఆత్మహత్య చేసుకున్నాడు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి..... స్థానికుల కథనం ప్రకారం.. మాదారం డోలమైట్ టౌన్‌షిప్ యందు 11సంవత్సరాలుగా హోంగార్డుగా పనిచేస్తున్నాడు. ఇతనికి భార్య నాగమణి, కుమారుడు కలరు. సూర్య భార్య నాగమణి కూసుమంచిలో గత కస్తూరిబా విద్యాలయంలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నారు. ఇటీవల తన కుమారుడు మహదేవ్ గత సంవత్సరం మృతి చెందటంతో సూర్య తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. ఇటీవలె తన కుమారుడి ప్రథమ వర్ధంతి కూడా ఇంటి వద్ద నిర్వహించారు. కాగా ఆదివారం రాత్రి తీవ్ర మనోవేదనకు గురైన సూర్య తాను నివసిస్తున్న క్వార్టర్ నందు ఫ్యానుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తన భర్తకు ఎన్నిసార్లు ఫోన్ చేసిన లిఫ్ట్ చేయకపోవడంతో డోలమైట్ టౌన్‌షిప్‌లో గల ఒకరికి ఫోన్ చేసి ఇంటి వద్దకు పోయి చూడమని తెలిపారు. ఆ వ్యక్తి సోమవారం ఉదయం ఇంటి తులుపులు కొట్టిన తెరవకపోవడంతో అనుమానం వచ్చి కిటికీ గ్లాసు పగలగొట్టి పరిశీలించగా ఫ్యానుకు సూర్య వేలాడి ఉన్నాడు. దీనికి సంబంధించి కారేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా.... సీఐ తిరుపతిరెడ్డి , కారేపల్లి ఎస్సై పి రామారావులు సంఘటన స్థలానికి వచ్చి కేసు విచారణ నిర్వహించారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఇల్లందుకు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అగ్ని ప్రమాదంలో గడ్డివాము దగ్ధం

కారేపల్లి,ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :
మండల పరిధిలోని పోలంపల్లికి చెందిన రైతు భూక్యా భద్రు 2ఎకరాల వరిగడ్డి సోమవారం ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతైంది. ఇల్లందు నుండి అగ్నిమాపక యంత్రం వచ్చి మంటలను ఆర్పకపోయి ఉంటే పక్కన ఉన్న చాలా వరిగడ్డి వాములు దగ్ధం అయ్యేయని గ్రామస్తులు తెలిపారు. ప్రమాదవశాత్తు వరిగడ్డి వాము దగ్ధం కావడం వల్ల రూ. 40వలేఉ నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు తెలిపారు. కాగా దగ్ధమైన వరిగడ్డిని గ్రామ పంచాయితీ కార్యదర్శి వి కుమార్, మాజీ సర్పంచ్ భద్రునాయక్ పరిశీలించారు.




# 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*



గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుపబడుతున్న ఆశ్రమ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమయ్యే నాటికి, సంబంధిత స్పెషల్ ఆఫీసర్లు వారికి కేటాయించిన పాఠశాలలకు తప్పనిసరిగా సందర్శించి, విద్యార్థుల యొక్క చదువు ఏ విధంగా సాగుతున్నది గమనిస్తూ ఉండాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ అన్నారు. సోమవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో యూనిట్ ఆఫీసర్ల సమక్షంలో వివిధ మారుమూల ప్రాంత ఆదివాసీ గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఎక్కువ శాతం అర్జీలు పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, ట్రైకార్ రుణాలు, పట్టా భూములకు విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తి గత రుణాలు ఇప్పించుట కొరకు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుట కొరకు, కిరాణా షాపులు, ఏఎన్ఎం పోస్టుల కొరకు గిరిజనులు అర్జీ పెట్టుకున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్‌రాజ్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఆర్సీవో గురుకులం వెంకటేశ్వరరాజు, ఎస్వో సురేష్‌బాబు, ఏపీవో పవర్ మునీర్‌పాషా, టీఆర్ విభాగం నరేష్ ఎస్‌డీసీ విభాగం వెంకటేశ్వర్లు, ఐసిడిఎస్ సీడీపీవో సావిత్రి, టీచర్ పద్మావతి, జీసీసీ సుగుణ, జేడీఎం హరికృష్ణ, హెల్త్ విభాగం ప్రసాద్, నాగభూషణం, మణికుమారి, తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా జలాలను కేంద్రానికి తాకట్టు పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం

**-బీఆర్ఎస్ మండల నాయకుడు ఆకోజు సునీల్ కుమార్**

*భద్రాచలం టౌన్, ప్రభాతవార్త:*



స్థానిక భద్రాచలం పట్టణంలో అంబేద్కర్ సెంటర్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల నాయకుడు కోలా రాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల నాయకుడు ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ.. కృష్ణా జలాల పరిరక్షణకై మంగళవారం నల్లగొండలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పోరాడి సాధించిన తెలంగాణలో కాంగ్రెస్ పాలనలో మళ్లీ నీళ్ల పోరాటం మొదలైందని కృష్ణా జలాలను కేంద్రానికి తాకట్టు పెట్టడం తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీయటమేనని, కృష్ణ జలాల్లో తెలంగాణ వాటా తేల్చకుండా కేంద్రానికి ఏ విధంగా కాంగ్రెస్ అప్పచెప్పుతుందని విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో భద్రాచలం అభివృద్ధికి నిధులు కేటాయించలేదని, పదేపదే విమర్శలు గుప్పించిన కాంగ్రెస్ పార్టీ నేడు అధికారంలో ఉంటే మరి బడ్జెట్‌లో ఎందుకు భద్రాచలం అభివృద్ధి నిధులు కేటాయించలేదు వివరణ ఇవ్వాలని అన్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ అన్ని రకాలుగా అభివృద్ధి చెందిందని కాంగ్రెస్ అమలు గాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి హామీలు అమలు చేసే బాధ్యత నుండి తప్పుకునేందుకు కుయుక్తులు పన్నుతుందని తెలంగాణ రాష్ట్ర ఓటాన్ బడ్జెట్ పూర్తిగా అంకెల గారడీగా తెల్ల పేపర్‌పై అంకెలు రాసిన చందంగా ఉందని అన్నారు. ఈ సమావేశంలో కోటగిరి ప్రబోద్ కుమార్, గుంజ ఏడుకొండలు, బత్తుల నరసింహులు, లంకపల్లి విశ్వనాథ్, దన్నాన తరుణ్, చెన్నకేశవ, కొల్లిపాక శివ, గుంజబాబు, ప్రసాద్, అయినాల రామకృష్ణ, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం దేవస్థానం ఎల్.రమాదేవి బదిలీ ప్రక్రియ నిలిపివేయాలి

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:*

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఈవీగా ఎల్.రమాదేవి నియామకం జరిగిన అప్పటినుంచి భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి విశేష కృషి చేశారని, దేవస్థానం ఆదాయం పెరగడం కొరకు దేవస్థానం భూముల రక్షణ కొరకు నిరంతరం తగిన రీతిలో స్పందించి దేవస్థానం అభివృద్ధి కొరకు విశేష కృషి చేసిన ఎల్.రమాదేవి బదిలీ ప్రక్రియ నిలిపివేయాలని భద్రాచలం వాస్తవులుగా ఆకోజు సునీల్‌కుమార్ కోరారు.

## ఎస్సై రాజ్‌కుమార్‌ను ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



బూర్గంపహాడ్ మండలంలో ఇప్పటి వరకు విధులు నిర్వహించిన ఎస్సై రాజ్‌కుమార్ బదిలీపై సీసీఎస్‌కు వెళ్తున్న సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో సోమవారం ఆయనను ఘనంగా సన్మానించారు. ప్రముఖ అడ్వకేట్ పార్టీ యువజన నాయకులు భజన సతీష్, బూర్గంపహాడ్ పట్టణ అధ్యక్షుడు మంద నాగరాజు సత్కరించి శ్రీసీతారామచంద్రస్వామి వారి విగ్రహాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శనగ కిషోర్, దుద్దుకూరు రమేష్, చిరా నాని, పుట్టి ప్రసాద్, సంపత్, ప్రశాంత్, రాజు, అన్వర్, సాయి, సారథి, సాయి, సత్తివందు, నిమ్మల హరీష్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## రవ్వ గీత హర్షిణి అభినందించిన ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్

*భద్రాచలం, ప్రభాతవార్త :*



రెజిలింగ్‌లో రవ్వ గీత హర్షిణి జాతీయ స్థాయి ఎంపిక అయ్యి మన గిరిజన సంక్షేమ శాఖ, పాఠశాలలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావడం చాలా అభినందనీయమని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ అన్నారు. సోమవారం తన ఛాంబర్‌లో రెజ్లింగ్‌లో జాతీయ స్థాయికి ఎంపికైన రవ్వ గీత హర్షినిని క్రీడల అధికారి, పీడీ, పీఈటీల సమక్షంలో శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. తెలంగాణ, స్టేట్ లెవెల్ అండర్ -15, రెసిలింగ్, ఛాంపియన్ షిప్, ఈ నెల 7 నుండి 8వ తేదీ వరకు, జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం హన్మకొండలో జరిగిన రాష్ట్ర స్థాయి రెసిలింగ్, ఛాంపియన్ షిప్‌లో గోల్డ్ మెడల్ సాధించి 2 నెల 26వ తేదీ నుండి మార్చి 5వ తేదీ వరకు పాటియాలా పంజాబ్‌లో జరుగు జాతీయ స్థాయిలో పాల్గొంటుందని ఆయన అన్నారు. రవ్వ హర్షిణి 09వ తరగతి, ఏజీహెచ్ఎస్ అంకంపాలెంలో చదువుతుంది. గీత హర్షిని జాతీయ స్థాయిలో కూడా రాణించి గోల్డ్‌మెడల్ సాధించాలని పీవో ఆకాంక్షించారు. అనంతరం ఏపీవో జనరల్ డేవిడ్‌రాజులను అబినందించారు. మిగతా విద్యార్థిణి, విద్యార్థులు కూడా గీత హర్షినిని స్ఫూర్తిగా తీసుకుని ఇష్టమైన క్రీడలలో చురుకుగా పాల్గొని జాతీయ స్థాయిలో అవార్డులు తెచ్చుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ ఆఫీసర్ బొల్లి గోపాల్‌రావు, ఏఎస్‌వో కే.వెంకటనారాయణ, అంకంపాలెం ప్రధానోపాధ్యాయులు టీ.వెంకటేశ్వర్లు, పీఈటీ జీ.రవి, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కవి దుర్గాచారికి ఘనసన్మానం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో కొయ్యల గూడెంలో నిర్వహించిన తెలుగు సాహిత్య సదస్సులో భద్రాద్రి కవికి ఘన సన్మానం జరిగింది. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జాతీయ సాహిత్య సదస్సులో శ్రీశ్రీ కవిత్వం - విప్లవం, అభ్యుదయ దృక్పథం అనే అంశంపై పత్ర సమర్పణ చేసినందుకు ఈ సత్కారం చేసినట్లు సంస్థ నిర్వాహకులు, సాహితీవేత్తలు తెలిపారు. ఈ సందర్భంగా భద్రాచలంలో పుర ప్రముఖులు పాకాల దుర్గాప్రసాద్, జీ.ఎస్.శంకర్‌రావు, మాల్యశ్రీ, సోంపాక సీత, ఆర్టీసీ డిపో మేనేజర్ రామారావు, శ్రీశ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షురాలు చిట్టె లలిత, టీ.వీ.చలం, బీజేపీ దాఉ, తదితరులు అభినందించారు.

## బీఎస్పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా కే.వీ.రమణ

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త ::*





బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా. ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ పార్టీ నతూన నియామకాల్లో భాగంగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా నుండి తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కే.వీ.రమణ, జిల్లా సలహాదారు గాడిద దామోదర్‌లను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి బాటలో పయనిస్తామని బహుజన సిద్ధాంతకర్త సెంట్రల్ ఛీఫ్ కో.ఆర్డినేటర్ మంద ప్రభాకర్, రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ మాపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతలను శిరస్సావహిస్తామని, బహుజన రాజ్యాధికార సాధనలో భాగంగా మా కర్తవ్యాన్ని త్రికరణ శుద్ధిగా నిర్మాణం ప్రచారం పోరాటం సాగించుటకు విశేష కృషి చేస్తామని ప్రకటించారు. క్షేత్రస్థాయిలో పనిని గుర్తించి వెన్ను తట్టి ప్రోత్సహిస్తున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందికంటి విజయ్‌కుమార్, జోనల్ ఇంచార్జ్ యర్రా కామేష్‌లకు ధన్యవాదాలు తెలిపారు.

## ఎంపీడీవో వివేక్‌రామ్‌కు ఘనంగా సన్మానం

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న వివేక్‌రామ్‌ను మండల కేంద్రంలోని మండల పరిషత్‌కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. ఎంపీడీవోగా రెండున్నర సంవత్సరాల కాలంలో అధికారులతో, ప్రజాప్రతినిధులైన తమతోను సమన్వయంతో పని చేశారని కొనియాడారు. ప్రతి శాఖను సమన్వయపరుస్తూ సమస్యల పరిష్కారంలో కృషి చేశారని అన్నారు. ఎంపీ సునీల్‌శర్మ మాట్లాడుతూ .. తనపై అధికారి అయిన తనతో అత్యంత ఆప్తులుగా వ్యవహరిస్తూ ప్రతి పనిలోను సమన్వయం చేసుకుంటూ సహకరించారని అన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది పలువురు కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్ మాట్లాడుతూ .. ఒక అధికారిగా కాకుండా ఆత్మీయ బంధువుగా తమకు సహకరించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో, ఎకంపీడీవో కార్యాలయ సిబ్బంది, కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసి బస్సు లేక అవస్థలు పడుతున్న ప్రయాణీకులు

### ప్రజావాణిలో కలెక్టర్‌కు ఎంపిపి వినతి

*బోనకల్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త*



బోనకల్, కొణిజర్ల, చింతకాని పలు గ్రామాలకు ఆర్టీసీ బస్సు సర్వీస్ లేక విద్యార్థులు, వికలాంగులు ప్రయాణీకులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. సోమవారం మధిరలో రెడ్డి గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ వి.పి.గౌతమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోవిందాపురం గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ, ఎంపిపి కొమ్ము శ్రీనివాసరావుతో పాటు గ్రామస్తులు కలెక్టర్‌ను కలిసి బస్సు సౌకర్యం కల్పించాలని కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొమ్ము శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆటోలు కూడా సరిగా సమయానికి లేకపోవడం ఇబ్బందులు పడుతున్నారని, గతంలో ఖమ్మం డిపో నుంచి కొణిజర్ల మీదుగా బసవాపురం, గోపవరం, రెడ్డిగూడెం, పెద్ద మునగాల, చిన్నమునగాల, నాగిలికొండ, పొద్దుటూరు, తూటికుంట్ల, లక్ష్మీపురం, గోవిందాపురం (ఎల్), గార్లపాడు, రావినూతల, బోనకల్ గ్రామాల మీదుగా గత నాలుగు సంవత్సరాల క్రితం వరకు ఎంతోమంది ప్రయాణీకులు బస్సు ద్వారా రాకపోకలు సాగించే వారు. కరోనా సమయంలో ఈ రూట్లో నడిచే ఆర్టీసి బస్సులను రద్దు చేయడంతో అప్పటి నుంచి ఇప్పటి వరకు వివిధ గ్రామాల నుంచి నిత్యం కళాశాలకు వెళ్లే విద్యార్థులు, పట్టణాలకు వెళ్లే ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా ఈ రూట్లో దాదాపు 20 గ్రామాల నుంచి విద్యార్థులు, ప్రయాణీకులు ప్రయాణాలు చేస్తున్నారు. ఆర్టీసీ బస్సులలో అయితే సురక్షిత ప్రయాణంతో పాటు ఛార్జీల భారం లేకుండా సరైన సమయానికి పట్టణాలకు చేరే వాళ్లమని, బస్సు సర్వీసులు మరోవైపు సమయానికి చేరలేకపో తున్నామని, విద్యార్థులు వాపోతున్నారు. ఈ ఇబ్బందులు కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా కలెక్టర్ వెంటనే స్పదించి ఆర్టీసి అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కారంగుల చంద్రయ్య, ఎంపిటిసి జొన్నలగడ్డ సునీత, సహకార సంఘం అధ్యక్షులు మాదినేని వీరభద్రం, సిపిఎం గ్రామ కార్యదర్శి వేడునూతల లక్ష్మణ్‌రావు, మంద సత్యానందం, తమ్మరపు లక్ష్మణ్, షేక్ మదార్ తదితరులు పాల్గొన్నారు.




## ముదిరాజ్‌లకు సౌకర్యాలు కల్పించాలి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఫిబ్రవరి12,ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలో అధిక జనాభా ఉన్న ముదిరాజ్‌లకు సరైన సౌకర్యాలు కల్పించాలని మెప్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవెందర్ అన్నారు. ఆదివారం రాత్రి స్థానిక రైల్వేస్టేషన్ వద్ద పండ్ల వ్యాపారస్థులతో ఆయన మాట్లాడారు. విద్యాభ్యాసంలో రిజర్వేషన్లు లేక ముదిరాజ్‌లు వెనుకబడిపోతున్నారన్నారు. కొత్తప్రభుత్వం ముదిరాజ్‌లకు ఇచ్చిన హామిలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నీరటి రాజు, దండు చిరంజీవి, రమణ, వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు దుండి శ్రీను, ప్రధాన కార్యదర్శి అశోక్, కృష్ణ, మహేష్, శ్రీనాథ్, పండ్ల వ్యాపారస్థులు యాకమ్మ, రేణుక, ఉమ, అలివేలు, రవి తదితరులు పాల్గొన్నారు.

## రజకులకు ప్రత్యేక రక్షణచట్టం చేయాలి

*కురవి,ఫిబ్రవరి12,ప్రభాతవార్త*




తెలంగాణ రాష్ట్రంలో రజకులకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎదునూరి మదర్ డిమాండ్ చేశారు. సోమవారం పూసపాటి మహేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసి రుణాలలో రజకులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వీరనాడి ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయలన్నారు. ఉచిత విద్యుత్‌ను 2 నుండి ఎల్టి 4కు మార్చాలన్నారు. రజక ఫెడరేషన్ పాలకవర్గాన్ని ఏర్పాటు చేసి పాత జీవోను అమలు చేయాలని, 50సంవత్సరాలు నిండిన ప్రతి రజకునికి పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లం అశోక్, దుగ్గి లక్ష్మినారాయణ, ప్రధాన కార్యదర్శి పున్నం సారయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు పూర్ణ, శేఖర్, నాయకులు లింగన్న, భద్రయ్య, వెంకన్న, నరేష్, పృద్విరాజ్, మధు, దాస్, శివ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## గార్ల మండల సరిషత్ అద్యక్షులుగా భట్టు నాగరాజు

*గార్ల, ఫిబ్రవరి12 ప్రభాతవార్త:*



గార్ల మండలపరిషత్ అద్యక్షులుగా శేరిపురం ఎంపిటిసి బట్టు నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆర్డిఓ అలివేలు తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మంధిరంలో ఆమే అద్యక్షతన చేతులు ఎత్తే పద్దతిలో ఎన్నిక నిర్వహించారు. మండలంలోని 11ఎంపిటిసిలకు గాను వైస్‌ఎంపిపితో కలిపి 9మంది ఎంపిటిసీలు కట్టెబోయిన శ్రీనివాస్, శీలంశెట్టి రమేష్, పసుపులేటి సుజాత, మాళోత్ వెంకట్‌లాల్, ధనియాకుల రాజకుమారి, మన్నేపల్లి సుగుణాదేవి, ఆలోత్‌పరేంగన్, బాణోత్ మంజుల, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి ఖదీర్‌బాబా హాజరుకాగా ఈసందర్బంగా ఎంపిటిసి, వైస్ ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్ ఎంపిపిగా బట్టు నాగరాజును ప్రతిపాదించగా, ముల్కనూరు ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్ బలపరచడం జరిగింది. అందుకు 8మంది ఎంపిటిసీలు చేతులు ఎత్తి ఎంపిపిగా నాగరాజుకు మద్దతు తెలిపగా, మెజారిటి సభ్యుల ఆమోదం మేరకు ఆర్డిఓ అలివేలు బట్టు నాగరాజును మండల పరిషత్ అద్యక్షులుగా ప్రకటించి దృవీకరణ పత్రాన్ని అందించారు. గతనెల 21న ఎంపిపి పదవీకి 8మంది ఎంపటిసిలు అవిశ్వాసం ప్రకటించి ఆర్డిఓకు అవిశ్వాస తీర్మాణ పత్రాన్ని అందించారు. కొన్ని రోజుల తదుపరి ఎంపిపి మూడ్ శివాజీచౌహాన్ ఎంపిపి పదవీకి రాజీనామా చేయడంతో ఎన్నిక అనివార్యమైన సంగతి విదితమే. ఈకార్యక్రమంలో ఎంపిటిసిలు, ఎంపిడిఓ రవీందర్, డిప్యూటి తహశీల్దార్ సుధాకర్ పాల్గొనగా డోర్నకల్ సిఐ ఉపేందర్‌రావు ఆద్వర్యంలో గార్ల బయ్యారం ఎస్సైలు ఎన్ జీనత్‌కుమార్, ఉపేందర్,లు గట్టి పోలీస్ బందోబస్తు నిర్వహించి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకున్నారు.

## మండల నూతన తహశీల్దార్‌గా రవీందర్

*గార్ల, ఫిబ్రవరి12 ప్రభాతవార్త:*



గార్లమండల నూతన తహశీల్దార్‌గా కె. రవీందర్ సోమవారం పదవీబాధ్యతలు చేపట్టారు. నూతన తహశీల్దార్ రవీందర్ ములుగుజిల్లా కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తు ఎన్నికల బదిలీలో భాగంగా గార్ల మండల తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీరించారు. తహశీల్దార్‌గా విధులు నిర్వహించిన స్వాతిబిందు బదిలీపై వెళ్ళారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు రెవిన్యూ సమస్యలు, సర్టిఫికేట్ల కోసం విద్యార్థులు ధరఖాస్తులు చేసుకొని కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. ప్రజాసమస్యల విషయంలో నిజాయితీగా వ్యవహరించి సహకరించాలని సిబ్బందికి సూచించారు.

## పట్టణ ఉపాధిహామీ చట్టం చేసి అమలు చేయాలి

### -సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్

*గార్ల, ఫిబ్రవరి12 ప్రభాతవార్త:*



జాతీయ పట్టణ ఉపాధి హామీ చట్టం చేసి తక్షణమే అమలు చేయాలని సిఐటియు రాష్ట్రప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 16న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న సార్వత్రిక సమ్మె విజయవంతాన్ని కోరుతు సోమవారం స్థానిక మంగపతిరావు భవన్‌లో చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు ఉపాధి హామీ పథకంలో కొలతలు లేకుండా కేరళరాష్ట్రంలో అమలు తరహాలో కూలీలకు కనీస కూలీ600 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎనిమిది గంటల పనివిధానాన్ని లమలు చేసి కార్మకులకు కనీస వేతనం చెల్లించాలన్నారు. వ్యవసాయ రంగంలో నూతన విప్తవాన్ని తీసుకవచ్చేందుకు కేంద్రప్రభుత్వం డాక్టర్ స్వామినాథన్ కమిటి సిఫారస్‌లను అమలు చేస్తామని చెప్పి ఆహార దాన్యాల పంటలతో పాటు వ్యాపార పంటలను ప్రోత్సహించాలన్నారు. కార్మికుల హక్కుల, సమస్యల పరిష్కారం కోసం సంఘాలు పెట్టే విధానాన్ని బిజెపి ప్రభుత్వం రద్దుచేయడం ధారుణమని మండిపడ్డారు. పదేండ్ల బిజెపి పాలనలో నిరుద్యోగం, దారిద్ర్యం, ఆకలి పెరిగిపోయాయని, పెట్టుబడి దారుల సంపద పెరిగిందని, కార్మికుల సంపద తగ్గినదన్నారు. నిత్యావసర సరుకుల పెరుగుదల నియంత్రణ చట్టం ఉండగా కేంద్రప్రభుత్వం రద్దుచేసిందని విమర్శించారు. ఈనెల16న దేశవ్యాప్తంగా కార్మక, కర్షకుల సార్వత్రిక సమ్మెలో అఖిల భారత రైతుసంఘాలు, కార్మిక సంఘాలు, కార్మిక, కర్షక సాధారణ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సిఐటియు అనుబంధ సంఘాల నాయకులు బండ్ల అప్పిరెడ్డి, కందునూరి శ్రీనివాస్, భూక్యహరినాయక్, మౌలానా, జడశ్రీను, లల్లూ, నాగరాజు, మల్లయ్య, ప్రవీణ్, సర్వర్, వీరస్వామి, ఇస్తారి, భిక్షం, కార్మికులు, తదితరులున్నారు.

## దేశవ్యాప్త సమ్మెలో ఆశావర్కర్లందరు పాల్గొనాలి

*మహబూబాబాద్,ఫిబ్రవరి12,ప్రభాతవార్త*



బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16న తలపెట్టిన దేశవ్యాప్తసమ్మెలో జిల్లాలోని ఆశావర్కర్లు అందరు పాల్గొనాలని ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా కన్వినర్ వడ్లకొండ ఉపేంద్ర కోరారు. సోమవారం జిల్లా వైద్యాధికారి అంబరిషకు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం స్కీం వర్కర్లను గుర్తించకుండా, కనీస వేతనాలు నిర్ణయించకుండా శ్రమదోపిడికి పాల్పడుతున్నారని విమర్శించారు. జిల్లాలోని ఆశావర్కర్లందరు దేశవ్యాప్త సమ్మె, గ్రామీణభారత్‌బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లయ్య, కాలేశ్వరి, సుజాత, నిర్మల, జ్యోతి, హేమలత, రసూల్‌బి, సరస్వతి, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరు దైవభక్తిని కలిగి ఉండాలి

*మరిపెడ,ఫిబ్రవరి12,ప్రభాతవార్త*

ప్రతి ఒక్కరు దైవభక్తిని కలిగి ఉండాలని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని నీలికుర్తి శివారు మాన్యతండాలో బంగారు మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆయన మాట్లాడుతూ దైవచింతనతోనే ప్రశాంతమైన జివితాన్ని గడుపవచ్చన్నారు. బంగారు మైసమ్మ తల్లి ఆశీస్సులతో గిరిజన ప్రజలు ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో తులతుగానలి ప్రార్ధించారు. దాతల, గిరిజనుల ఆర్థిక సహకారంతో దేవాలయాన్ని మరింత అభివృద్ధిపథంలో నడిపించాలని కోరారు గ్రామపెద్దలు హర్యానాయక్, జీన్యనాయక్, వెంకన్ననాయక్, సూరానాయక్, బిచ్చునాయక్ తదితరులు పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్తున్న ఎంపీపీకి సన్మానం



*చుంచుపల్లి, ఫిబ్రవరి 12 - ప్రభాతవార్త:*
పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో చుంచుపల్లి మండలం నుంచి బదిలీపై మహబూబ్‌నగర్ జిల్లాకు వెళ్తున్న ఎంపీడీవో మంద మంగమ్మను ఎంపీపీ బదావత్ శాంతి ఆధ్వర్యంలో సన్మానించారు. శాలువ కప్పి బదిలీ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపీవో గుంటి సత్యనారాయణ, మండల ప్రజా పరిషత్ కార్యాలయం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ తీగెలు అమరిస్తే కఠిన చర్యలు

*చుంచుపల్లి, ఫిబ్రవరి 12 - ప్రభాతవార్త:*



మండలంలోని అటవీ ప్రాంతంలో జంతువులను వేటాడేందుకు విద్యుత్ తీగెలను అమరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చుంచుపల్లి ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు. అడవి జంతువులను వేటాడే వేటగాళ్లు కరెంట్ తీగెలను ఏర్పాటు చేయడం వల్ల పంటపొలాలకు వెళ్లే రైతులు, జంతువులు షాక్‌కు గురై ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. కరెంట్ తీగెలను ఏర్పాటు చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## టెక్‌ఫెస్ట్‌లో పాలిటెక్నిక్ విద్యార్థులకు ప్రథమ బహుమతి



*చుంచుపల్లి, ఫిబ్రవరి 12 - ప్రభాతవార్త:*
హైదరాబాద్‌లో జరిగిన సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ సృజన టెక్‌ఫెస్ట్‌లో కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచారు. ఈ విషయాన్ని ప్రిన్సిపాల్ నాగముని నాయక్ పత్రికలకు వివరాలను వెల్లడించారు. స్మార్ట్ బ్రిడ్జ్, భూకంపాల నివారణ, వాటర్ లెవల్ ఇండికేటర్స్, ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్, సాయిల్ మొయిశ్చర్ సెన్సార్ విభాగాల్లో విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనపర్చారని చెప్పారు. బహుమతులు సాధించిన విద్యార్థులు సాయికుమార్, ప్రకాష్, కౌషిక్, అన్విత, గీత, త్రిష, గైడ్ లెక్చరర్ ఇన్ సివిల్ ఇంజనీరింగ్ శ్రీకాంత్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## పాఠశాలకు 50 కుర్చీలు వితరణ



*జూలూరుపాడు, ఫిబ్రవరి 12 - ప్రభాతవార్త:*
సౌమిత్రి శ్రీధరా చార్యులు, శ్రీవాణి దంపతుల కుమారుడు కమల్ జ్ఞాపకార్థంగా కాకర్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.30 వేలు విలువ చేసే 50 కుర్చీలు హెచ్‌ఎం సంజీవరావుకు అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రావు, శంకర్, శ్రీనివాసరావు, ఖాజా మియా, మిర్యాల రమేష్‌లు పాల్గొన్నారు.

## కోలిండియా మాదిరిగా సింగరేణిలో కూడా ప్రమోషన్ పాలసీని అమలు చేయాలి



*కొత్తగూడెం, ఫిబ్రవరి 12 - ప్రభాతవార్త:*
కోలిండియా మాదిరిగా మన సింగరేణిలో సైతం ఇంటర్నల్ అండర్ మేనేజర్లకు, వెల్ఫేర్ ఆఫీసర్లకు ప్రమోషన్ పాలసీ అమలు చేయాలని కార్పోరేట్ ఏరియా అధికారుల సంఘం సెక్రటరీకి వినతి పత్రాన్ని అందించారు. సింగరేణి సంస్థలో అండర్ మేనేజర్లు, వెల్ఫేర్ ఆఫీసర్ల ఇంటర్నల్ ప్రమోషన్ల కోసం అన్ని సంవత్సరాల నుంచి యాజమాన్యానికి అధికారుల సంఘానికి ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకున్న దాఖలాలు లేవని, ఇప్పుడు నూతనంగా ఎన్నికైనటువంటి అధికారుల సంఘమైన మాకు న్యాయం చేస్తుందని అండర్ మేనేజర్లు వైవీ రావు, మాలోత్ రాంబాబు, కార్తీక్ శర్మ, వెల్ఫేర్ ఆఫీసర్లు పీవీ సత్యనారాయణ, బి.రాము, మండల శ్రీనివాస్, కే.శ్రీనివాస్, సుగ్నన్‌లు వినతి పత్రాన్ని అందించారు.

## రాష్ట్రస్థాయికి ఎంపికైన త్రివేణి విద్యార్థిని

*లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 12 - ప్రభాతవార్త:*



ఈ నెల 12వ తేదీన సింగరేణి హైస్కూల్ కొత్తగూడెంలో జరిగిన సైన్స్ పోటీల్లో త్రివేణి విద్యార్థిని పాల్గొని జిల్లాస్థాయి పోటీల్లో మూడవ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా త్రివేణి పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని రెహాన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననుందని డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్రచౌదరి తెలిపారు. అనంతరం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో డైరెక్టర్ జగదీష్, సీఆర్‌వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ వైవీ సురేష్, శ్రీనివాస్‌సింగ్, సౌజన్యలు పాల్గొన్నారు.

## జూలూరుపాడు సీఐగా ఇంద్రసేనారెడ్డి

*జూలూరుపాడు, ఫిబ్రవరి 12 - ప్రభాతవార్త:*




ఇటీవల జరిగిన సీఐల బదిలీల్లో భాగంగా జూలూరుపాడు సీఐగా ఇంద్రసేనారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. బదిలీల్లో భాగంగా ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన శ్రీనివాస్ బదిలీపై వెళ్లడంతో టేకులపల్లి సర్కిల్‌లో పనిచేస్తూ జూలూరుపాడు సీఐగా వచ్చారు.

## దేశవ్యాప్త టోకెన్ సమ్మెలో పాల్గొనవద్దు: డైరెక్టర్ ఎన్‌వీకే శ్రీనివాస్

*కొత్తగూడెం, ఫిబ్రవరి 12 - ప్రభాతవార్త:*



ఈ నెల 16వ తేదీన తలపెట్టిన దేశవ్యాప్త టోకెన్ సమ్మెలో పాల్గొనవద్దని సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్ అండ్ పా) ఎన్‌వీకే శ్రీనివాస్ పిలుపునిచ్చారు. హెడ్డాఫీస్‌లో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ, ప్రాతినిధ్య కార్మిక సంఘం ఐఎన్‌టీయూసీ ప్రతినిధులతో సమీక్షించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలి ఉన్న కాలంలో నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించేందుకు రోజుకు సుమారు రెండున్నర లక్షల టన్నుల ఉత్పత్తి చేయాల్సి ఉన్నందున ఈ టోకెన్ సమ్మెలో పాల్గొంటే ఉత్పత్తి లక్ష్య సాధనలో వెనుకబడే అవకాశం ఉన్నందువల్ల యూనియన్‌ప్రతినిధులు సహకరించాలని, ఈ టోకెన్ సమ్మెలో పాల్గొనవద్దని అన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో జీఎం పర్సనల్ హనుమంతరావు, ఏఐటీయూసీ రాజ్‌కుమార్, ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ మిర్యాల రంగయ్య, ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరీ త్యాగరాజన్, ఆల్బర్ట్ పాల్గొన్నారు.




## ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడికి సన్మానం



*కొత్తగూడెం, ఫిబ్రవరి 12 - ప్రభాతవార్త:*
ఏరియాలోని కిష్టారం ఓసీ నాయకులు, ఉద్యోగుల ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌ను ఘనంగా సన్మానించారు. కిష్టారం ఓసీ, కాలనీల్లో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలాజీ, అఫ్రోజ్ యాకూబ్, సాగర్, నజీర్, అజీజ్, రాజేశ్వరరావు, అన్వర్, శ్రీనివాస్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలపాలి



*కొత్తగూడెం, ఫిబ్రవరి 12 - ప్రభాతవార్త:*
కనీస వేతనం, కార్మిక చట్టాల, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ, సామాజిక భద్రత చట్టం అమలు కోసం ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని సంపూర్ణ మద్దతు తెలపాలని, మోడీని గద్దె దింపుతామని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ అన్నారు. ఈ మేరకు డిపో మేనేజర్‌కు ఆర్టీసీ అద్దె బస్సుల కార్మికులు సమ్మె నోటీసు అందజేసి సమ్మెకు మద్దతుగా నిలవాలని కోరారు. కార్మికులను కలిసి సమ్మె కరపత్రాలు పంచి ప్రధానమంత్రి సంతకాల సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో అద్దె బస్సుల డ్రైవర్ల సంఘం నాయకులు కత్తి నరసింహా, సైదులు, రాజు, ప్రవీన్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ జయంతికి సెలవు దినంగా ప్రకటించడం పట్ల హర్షం

*కొత్తగూడెం, ఫిబ్రవరి 12 - ప్రభాతవార్త:*



సంత్‌సేవాలాల్ మహారాజ్ జయంతికి ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించిన రాష్ట్ర నూతన ప్రభుత్వానికి మాదిగ జేఏసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు అభినందనలు తెలిపారు. బస్టాండ్ సెంటర్‌లో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నూతనంగా ఏర్పాటు అయిన ప్రభుత్వ అన్ని వర్గాల ప్రజల మనోభావాలను గౌరవించే విధానం అన్ని వర్గాల మహిళలకు ఆర్‌టీసీలో ఉచిత ప్రయాణం, ఇప్పుడు లంబాబ ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతికి రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించడం హర్షణీయమని కొనియాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## బదిలీపై వెళ్తున్న ఎంపీడీవోకు సన్మానం



పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 12 - ప్రభాతవార్త:
పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా పాల్వంచ ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న అప్పారావు బదిలీపై మహబూబాబాద్ జిల్లాకు వెళ్తున్న సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఆయన పనిచేసిన 9 నెలల కాలం చాలా ఆనందంగా గడిచిందని, సిబ్బందితో కలిసిమెలిసి ఉంటూ అభివృద్ధి పనులను వేగవంతం చేశారని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీవో నారాయణ, ఏపీవో పోరండ్ల రంగా, ఐబీ ఏఈ మంగు నరాయక్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో స్వీపర్ కమ్ స్కావెంజర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 12 - ప్రభాతవార్త:
మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న ఒక స్వీపర్ కం స్కావెంజర్ పోస్టు భర్తీ చేసేందుకు అర్హులైన స్థానిక మహిళా అభ్యర్థుల నుంచి ధరఖాస్తులు కోరుతున్నట్లు ఎంఈవో శ్రీరామమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోస్టులకు 18 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న మహిళలు అర్హులని, ఏడో తరగతి పాసై ఏ సామాజిక వర్గం మహిళలైనా సరే ధరఖాసునత చేసుకోవచ్చని, ఈ నెల 15వ తేదీ సాయంత్రం లోపు ఎంఈవో కార్యాలయంలో ధరఖాస్తులు అందజేయాలని చెప్పారు.

## ప్రజాపంథా మహాసభలను జయప్రదం చేయండి: రాంబాబు



పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 12 - ప్రభాతవార్త:
వచ్చేనెల 3,4,5 తేదీల్లో జరిగే సీపీఐఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా మహాసభలను జయప్రదం చేయాలని నిమ్మల రాంబాబు పిలుపునిచ్చారు. దేశంలో భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాడుతున్న సీపీఐఎంఎల్ ప్రజాపంథ, పీసీసీ సీపీఐ ఎంఎల్, సీపీఐ ఎంఎల్ ఆర్ విప్లవ పార్టీలు ఏకమై ఏర్పడిన మాస్‌లైన్ ప్రజాపంథ పార్టీగా ఏర్పడిన సందర్భంగా ఖమ్మంలో ఈ మహాసభలు జరగనున్నాయని, అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ మేరకు ముద్రించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ప్రశాంత్‌నగర్‌కాలనీ, అల్లూరి సెంటర్, నటరాజ్ సెంటర్, కరెంట్ ఆఫీస్, అంబేద్కర్ సెంటర్, దమ్మపేట సెంటర్, శ్రీనివాసకాలనీ, కుంటినాగులగూడెం ప్రాంతాల్లో వాటిని అంటించారు.

## 14న పెద్దమ్మతల్లికి సామూహిక సరస్వతి పూజ

పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 12 - ప్రభాతవార్త:



మండలంలోని కేశవాపురం - జగన్నాథ పురం గ్రామంలో వెలిసిన కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మతల్లి గుడిలో ఈ నెల 15వ తేదీన శ్రీపంచమి సందర్భంగా ఆలయ ఆవరణలో సరస్వతి దేవి పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో తెలిపారు. అమ్మవారికి పంచామృతాభిషేకం, సామూహిక సరస్వతి పూజలు నిర్వహించడంతో పాటు ఆరు సంవత్సరాలలోపు పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం ఉంటుందని అన్నారు. ఈ నెల 13వ తేదీన దేవాలయం ఆవరణలోని శివాలయంలో ప్రతిష్ట విషయంలో కేశవాపురం - జగన్నాథపురం గ్రామస్తులతో సమావేశం నిర్వహించనున్నట్లు ఈవో రజినికుమారి తెలిపారు.

## గృహజ్యోతి లబ్దిదారుల గుర్తింపు కార్యక్రమం



పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 12 - ప్రభాతవార్త:
ప్రజాపాలనలో భాగంగా ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలు దిశగా పట్టణంలోని వార్డుల్లో ముమ్మరంగా కొనసాగుతోంది. 200 యూనిట్ల ఉచిత కరెంట్ కోసం వినియోగదారుల వివరాలను నమోదు చేసుకుంటున్నారు. ఫ్రీ కరెంట్ బిల్లుల పరిశీలన కార్యక్రమంలో భాగంగా ఇందిరా కాలనీ, హమాలీకాలనీ, వనమా కాలనీల్లో ఆయా వార్డుల్లో ఉన్న విద్యుత్ శాఖ సిబ్బంది వినియోగదారుల ఇళ్లకు వెళ్లి ఆధార్ నంబర్, తెల్లరేషన్ కార్డు నంబర్లను సరిచేసుకొని వెంటనే ఆన్‌లైన్ చేసేస్తున్నారు. ప్రజాపాలన రశీదు, తెల్లరేషన్ కార్డు, ఆధార్‌కార్డు, ఫోన్ నంబర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుంటున్నారు.

## టీఆర్‌వీకేఎస్ వైటీపీఎస్ నూతన కమిటీ ఎంపిక



పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 12 - ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం (టీఆర్‌వీకేఎస్) టీఆర్ఎస్ అనుబంధం కేటీపీఎస్ ప్రాంతీయ కార్యాలయంలో వైటీపీఎస్ నూతన కమిటీని ఎంపిక చేశారు. సోమవారం రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్, జెన్కో కార్యదర్శి చారుగుండ్ల రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వైటీపీఎస్ రీజినల్ అధ్యక్ష, కార్యదర్శులుగా మల్లెల వీరనారాయణ, నాదెళ్ల రవికుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదే విధంగా వైటీపీఎస్‌లో ఫోర్మెన్లుగా పనిచేస్తున్న కే.అంజం రాజును జెన్కో ఉపాధ్యక్షులుగా, ఎం.ప్రేమ్‌కుమార్‌ను జెన్కో అసిస్టెంట్ సెక్రటరీగా నియమించారు.

## మెగాస్టార్‌ను కలిసిన మెగా అభిమాని

పాల్వంచ, ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం మెగాస్టార్ చిరంజీవికి పద్మ విభూషణ్ అవార్డును ప్రకటించింది చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌లో మెగాస్టార్ చిరంజీవిని న్యూ పాల్వంచ మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు ఖాసీం మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. జ్ఞాపికను అందజేశారు. అన్నయ్య మెగాస్టార్‌కు భారతరత్న అవార్డు కూడా రావాలని ఆకాంక్షించారు.

## కొండలరావుకు ఘన సన్మానం



పాల్వంచ, ఫిబ్రవరి 12 - ప్రభాతవార్త:
ఇటీవల భద్రాచలంలో భద్రాద్రి కళాభారతి ఆధ్వర్యంలో జరిగిన 22వ అంతర్ రాష్ట్ర నాటికలు, జానపద సాంస్కృతిక సంబురాల సందర్భంగా పాల్వంచ కళాపరిషత్ వ్యవస్థాపకులు వేముల కొండలరావును ఘనంగా సన్మానించారు. ఈ నెల 26వ తేదీన భద్రాచలం జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో కళాభారతి 22వ సంవత్సర సాంస్కృతిక సంబురాల్లో రాష్ట్ర నలుమూలల నుంచి విచ్చేసిన కళాకారుల ప్రదర్శనలు ఘనంగా జరిగాయి. మూడు రోజుల పాటు జరిగిన కార్యక్రమాల్లో సినీ, టీవీ జానపద కళాకారులు పాల్గొని ప్రేక్షకులను చక్కగా అలరించారు. తాళ్లూరి పంచాక్షరయ్య, పాకాల దుర్గాప్రసాద్, కళాభారతి ప్రధాన కార్యదర్శి అల్లం నాగేశ్వరరావు, చావా సత్యనారాయణ, భరత పుత్రులు సినిమా నిర్మాత, నటులు వెంకటరమణ, తిప్పన సిద్దులు, వంశీకృష్ణ, ప్రముఖ కళాకారుడు, నటుడు లింగమూర్తి పాల్గొన్నారు.




## 16న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



ములకలపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :
ఈనెల 16న గ్రామీణ భారత్‌బంద్ జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా అఖిలపక్ష నాయకులు, టీడీపీ మండల అధ్యక్షుడు తేళ్ల చెన్నయ్య, సీపీఐ జిల్లా నాయకులు ప్రసాద్, సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు నూపా భాస్కర్, సీపీఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబులు పిలుపునిచ్చారు. సోమవారం సీపీఎం పార్టీ కార్యాలయంలో జరిగిన అఖిలపక్ష నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలుచేయాలని డిమాండ్ చేశారు. దేశసంపదను కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ గత ఎన్నికలకు ముందు 2024కి గుడిసె లేని భారత్‌గా మారుస్తానమని చెప్పి హామీ ఇచ్చి నేటికీ నెరవేర్చకపోవడంతో ప్రజలు గుడిసెల్లో లక్షల మంది నివసిస్తున్నారని ఆరోపించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చిన తర్వాతే ఎంపీ ఎన్నికల్లో పోటీచేయాలని డిమాండ్ చేశారు. పెంచిన నిత్యావసర ధరలను ఉపసంహరించుకోవాలని, బీజేపీ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం కాదని, కార్పోరేట్ శక్తులకు అనుకూల ప్రభుత్వమని ఆరోపించారు. దేశవిచ్ఛిన్నకర బీజేపీ ప్రభుత్వం సర్వనాశనం చేస్తుందని, రైతులు, కార్మికులు, ప్రజలు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని బొంద పెట్టాలని, నాలుగు లేబర్‌కోడ్‌లను వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేశారు. 16న జరిగే సమ్మెకు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పూకంటి రవికుమార్, కల్లూరి కిషోర్, నరాటి రమేష్, నిమ్మల మధు తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ తీగెలు అమర్చితే చర్యలు తప్పవు

చంద్రుగొండ, ఫిబ్రవరి 12 - ప్రభాతవార్త:
మండలంలో పంట పొలాలకు రక్షణగా, జంతువుల బారిన పడకుండా, అడవి జంతువులను వేటాడేందుకు రైతులు, వేటగాళ్లు కరెంట్ తీగెలను అమరచడం వల్ల పొలాలకు వెళ్లే రైతులు, జంతువులు, అటుగా వెళ్లే పోలీసు, అటవీ సిబ్బంది ప్రాణాలను కోల్పోవడం జరుగుతుందని, ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని చంద్రుగొండ ఎస్సై మాచినేని రవి హెచ్చరించారు. గతంలో మండలంలో ఇటువంటి చరసయల వల్ల ఒక అమాయకుడు కూడా మృతి చెందాడని, ఇటువంటి దుశ్చర్యలకు ఎవరైనా గ్రామాల్లో పాల్పడే వారి సమాచారం అందజేయాలని చెప్పారు. సమాచారం ఇచ్చే వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

## హయగ్రీవ చారి గ్రౌండ్స్‌లో వరంగల్-I డిపో తరపున మేడారం ప్రత్యేక క్యాంపు ఏర్పాటు

ప్రభాతవార్త-బాలసముద్రం:
ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర 2024 సందర్భంగా హన్మకొండ బస్టాండ్ సమీపంలో హయగ్రీవ చారి గ్రౌండ్స్‌లో మేడారం జాతరకు ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేసి భూమి పూజ చేశారు.వరంగల్-01 డిపో ఆధ్వర్యంలో హయగ్రీవ చారి ప్రత్యేక మేడారం క్యాంపులో నాలుగు క్యూలైన్లతో ప్రత్యేక కౌంటర్లు,త్రాగునీరు సదుపాయం,విచారణ కౌంటర్, పోలీస్ క్యాంపు, మెడికల్ క్యాంపు,అల్పాహారం కోసం క్యాంటీన్,మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు వరంగల్-1 డిపో మేనేజర్ వంగల మోహన్ రావు తెలిపారు.
ఈ నెల ఫిబ్రవరి 18, 2024 ఆదివారం రోజు నుంచి ఈ హయగ్రీవ చారి మేడారం ప్రత్యేక క్యాంపు సౌకర్యం అందుబాటులోకి వస్తుందన్నారు.క్యూలైనింగ్ డిజైన్‌ను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాస్కర్ పర్యవేక్షించారు.పెద్దలకు రూ.250, పిల్లలకు రూ.140 ఛార్జి ఉంటుందని మహాలక్ష్మీలకు ఉచిత ప్రయాణమని తెలిపారు.ఇట్టి సదవకాశమునకు భక్తులు వినియోగించుకోవాలని డిపో మేనేజర్ కోరారు.

# సాదా, సీదాగా ప్రారంభమైన భక్తరామదాసు జయంతి వేడుకలు

**-భక్తరామదాసు జయంతి వేడుకలకు గౌర్హాజరైన మంత్రులు, కలెక్టర్**

**-జయంతి ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించిన భద్రాద్రి దేవాలయం ఏఇవో**

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** భక్తరామదాసు జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని సోమవారం నేలకొండపల్లి గ్రామం రామనామ స్మరణతో అంత రామమయంగా మారింది. భద్రాచలం లోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం నిర్మాత, పరమ భక్తాగ్రేసరుడు, ప్రముఖ వాగ్గేయకారుడు భక్తరామదాసు (కంచర్ల గోపన్న) జన్మస్థలమైన నేలకొండపల్లి లోని భక్తరామదాస ధ్యాన మందిరం నందు రాష్ట్రా భాషా సాంస్కృతికశాఖ, భద్రాద్రి సీతారామచంద్రస్వామి దేవాలయం, జిల్లా కలక్టర్, భక్తరామదాస విధ్వత్ కళాపీఠం సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు మూడు రోజుల పాటు జరుపనున్న భక్తరామదాసు 391వ జయంతి ఉత్సవాలు తొలిరోజైన సాదా,సీదాగా ప్రారంభమైనాయి. ఈ జయంతి ఉత్సవాలను భద్రాద్రి దేవాలయం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రావణ్‌కుమార్ జ్యోతి వెలిగించి లాంఛనంగా ప్రారంభించారు. ఇక్కడ జరిగే భక్తరామదాసు జయంతి ఉత్సవాల ప్రారంభసభకు ముఖ్య అతిధులుగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతికశాఖ



మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా కలక్టర్ వి.పి.గౌతమ్‌లతో పాటు మరి కొందరు ప్రముఖులు హజరౌతున్నట్లు నిర్వాహకులు కరపత్రాల ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహించినప్పటికి ఫలితం లేకపోయింది. నిర్వాహకులు ఆశించినట్లుగా రాష్ట్ర మంత్రులు, జిల్లా కలక్టర్ భక్తరామదాసు జయంతి ఉత్సవాల ప్రారంభసభకు గైర్‌హజరైనారు. ఎవ్వరు వచ్చినా, రాకపోయినా భక్తరామదాసు జయంతి ఉత్సవాలను నిర్వాహకులు లాంఛనంగా ప్రారంభించారు. ఇక్కడి భక్తరామదాసు జయంతి ఉత్సవాల కోసం అప్పటి రాష్ట్ర ఆర్‌అండ్‌బిశాఖ మంత్రి హోదాలో తుమ్మల నాగేశ్వరరావు మంజూర్ చేసిన రూ.3కోట్ల నిధులతో నిర్మిస్తున్న భక్తరామదాస ఆడిటోరియంలో ఏర్పాటు చేయాలని జిల్లా కలక్టర్ వి.పి.గౌతమ్ ఆధేశించినప్పటికి అందుకు నోచుకోకుండా పోయింది. భక్తరామదాసు జయంతి తొలిరోజున భక్తరామదాస ధ్యాన మందిరంలోని శ్రీసీతారామ,లక్ష్మణ స్వామి విగ్రహాలకు అభిషేకాలు, పూజాధికాలు, గోపూజ. వేదపఠనం జరిపారు. భక్తరామదాసు ధ్యాన మందిరం ఆవరణ లోని భక్తరామదాసు కాంస్య విగ్రహంకు మంగళవాయిధ్యాల మద్య అర్చకులు సౌమిత్రిరమేష్ పాలాభిషేకం నిర్వహించారు.



మూడు రోజుల పాటు జరగనున్న భక్తరామదాసు జయంతి ఉత్సవాల కోసం భక్తరామదాస ధ్యాన మందరిం ఆవరణలోనే నిర్వాహకులు షామియానాలతో ఏర్పాట్లు చేసారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, జిల్లా పర్యాటకశాఖ అధికారి సుమన్‌చక్రవర్తి, నేలకొండపల్లి-1 ఎంపిటిసి మెంబర్ బొడ్డ బొందయ్య, నేలకొండపల్లి-2 ఎంపిటిసి మెంబర్ దోసపాటి కల్పన, భక్తరామదాస విధ్వత్ కళాపీఠం అధ్యక్షుడు సాధు రాధాకృష్ణమూర్తి, సభ్ యులు పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, నంచర్ల దేవిప్రసాదు, మన్నె కోటేశ్వరరావు, వాసం లక్ష్మయ్య, పురాణం దివాకరశర్మ, భక్తరామదాస ధ్యాన మందిరం అర్చకులు సౌమిత్రిరమేష్, నేలకొండపల్లి గ్రామ మాజీ సర్పంచ్‌లు వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు పాలడుగు పూర్ణచంద్రప్రసాదు, కార్యదర్శి యలమద్ది లెనిన్, కోశాధికారి తెల్లగొర్ల చిన్న లింగస్వామి, సభ్యులు గెల్లా జగన్‌మోహన్‌రావు, నెల్లూరి వీరబాబు, వెల్లంపల్లి శ్రీనివాసరావు, వల్లంచెట్ల భాస్కరరావు, గెల్లా మహేష్, ఏటుకూరి రామారావు, మరికంటి రేణుబాబు, వజ్జ శ్రీనివాసరావు, సామాల కోటేశ్వరరావు, పలువురు గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.



## ప్రజావాణి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**- అదనపు కలెక్టర్ రాంబాబు**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 12 – ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ధరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ధరఖాస్తులను స్వీకరించారు. పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వాటిని అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధుసూధన్‌రాజు, డీఆర్‌వో రవీంద్రనాథ్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అడవి జంతువుల వేటకు విద్యుత్ తీగలు అమరస్తే కఠిన చర్యలు

**-మణుగూరు సీఐ ఏ.రమాకాంత్**

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 12 :**



అడవి జంతువులను వేటాడటానికి ఎవరైనా విద్యుత్ తీగలు అమరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మణుగూరు సీఐ ఏ.రమాకాంత్ హెచ్చరించారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. కొందరూ అడవి జంతువులను వేటాడే వేటగాళ్ళ కరెంటు తీగలు ఏర్పాటు చేయడం వల్ల పంటపొలాలకు, పనులకు వెళ్లే రైతులు, రైతు కూలీలు, జంతువులు విద్యుత్ షాక్‌కు గురై ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో గతంలో ఇలాంటి సంఘటనలు సంబవించి అమాయకులు ప్రాణాలు కోల్పోయారన్నారు. మరల ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ జంతువులను వేటాడటం కోసం కరెంటు తీగలు ఏర్పాటు చేసే వ్యక్తులపై నిఘా పెట్టి కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. భూపాలపల్లి జిల్లాలో కూంబింగ్ ఆఫరేషన్‌లో భాగంగా విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ అడవిలో అక్రమంగా ఏర్పాటు చేసిన కరెంటు తీగలు తగిలి ప్రాణాలు కోల్పోవడం జరిగిందని ఆవేధన వ్యక్తం చేశారు. ఎవరైనా వ్యక్తులు అక్రమంగా కరెంటు తీగలు అడవిలో అమర్చినట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలని, 8712682089నెంబర్‌కు ఫోన్ చేయాలని ఆయన కోరారు. ఈ సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు.

## అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ నిర్మాణం కోసం పరిశీలన

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 12 :**



మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ఆవరణలో నూతనంగా టాటా టెక్నాలజీ లిమిటెడ్ వారు నిర్మించనున్న అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ నిర్మాణం కోసం స్థలాన్ని సోమవారం వరంగల్ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ బి.సీతారాములు పరిశీలించారు. కొత్తగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐటీఐల్లో ఆధునీక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడం కోసం తీసుకున్న నిర్ణయంలో భాగంగా ప్రభుత్వ ఐటీఐల్లో ఏటీసీ సెంటర్ ఏర్పాటు చేసేందుకు కావాల్సిన వసతులను గుర్తించారు. రోజు రోజుకు పెరుగుతున్న ఆధునీక సాంకేతికతను విద్యార్థులకు అందించాలనే లక్ష్యంలో భాగంగా టాటా కంపెనీతో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అందుకు కావాల్సిన స్థలం పరిశీలించడం జరిగిందని ఏజెన్సీ విద్యార్థులకు ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి.ప్రభాకర్, ట్రైనింగ్ అధికారి జి.రవి ఉన్నారు.

# కుల వృత్తి, చేతివృత్తి, కళాకారుల సంక్షేమానికి ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం

**- అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ రాంబాబు**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 12 – ప్రభాతవార్త:** ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద కుల వృత్తి, చేతివృత్తి, కళాకారుల సంక్షేమానికి అమలు చేసునతన్న పథకాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈ పథకం కింద లబ్దిదారుల ఆన్‌లైన్ నమోదు చేసుకునేందుకు అవగాహన సదస్సును నిర్వహించారు. సాంప్రదాయ కులవృత్తులు, చేతివృత్తులు లాభదాయకంగా మార్చడం, వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. జిల్లాపరిశ్రమల అధికారి సీతారాం మాట్లాడుతూ... విశ్వకర్మ పథకంపై ఏర్పాటు చేసిన ఈ సెమినార్ పీఎం విశ్వకర్మ యోజన పథకంపై ప్రజల్లో విస్తృత అవగాహన




కల్పించాలన్నారు. నిరుద్యోగులు సద్వినియోగం చేసుకునేలాగా చూడాలని సూచించారు. కుమ్మరి, కమ్మరి, మంగలి, వడ్రంగి, రజక, వడ్డెర, కంసాలి, దర్జి లాంటి చేతి వృత్తులపై ఆధారపడి జీవించే వారంతా ఈ పథకం ఆర్థిక సహాయానికి అర్హులని అన్నారు. ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్, రేషన్ కార్డులను ధృవీకరణ పత్రాలతో సీఎస్సీ సెంటర్లలో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన వారిని ఎంపిక చేసిన శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎస్సీ కార్పోరేషన్ జిల్లా ఈడీ సంజీవరావు, మైక్రో స్మాల్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ లాలానగర్



డీఎఫ్‌వో శివకుమార్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఇందిర, లీడ్ బ్యాంకు మేనేజర్ రాంరెడినడ, స్టీరింగ్ కమిటీ మెంబర్లు ఆకుల నాగేశ్వరరావు, శ్రీనివాసరెడ్డిలుఏ పాల్గొన్నారు.




# ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటించాలి

**ఖమ్మంలో సంతకాల సేకరణ**

**సంతకాల సేకరణ ప్రారంభం**

**మాజీ ఎమ్మెల్సీ బాలసాని**



ఖమ్మం,ఫిబ్రవరి 12, ప్రభాతవార్త : నటసార్వభౌమ, తెలుగువారి ఆత్మగౌరవాన్ని దేశం నలువైపులా చాటి చెప్పిన నందమూరి తారక రామారావుకి భారతరత్న ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఖమ్మంలోని టీడీపీ జిల్లా కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సంతకాల సేకరణ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, టీడీపీ జిల్లా సీనియర్ నాయకులు కేతిరెడ్డి హరీష్, బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు చింతనిప్పు కృష్ణ చైతన్య, కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల, నరేందర్‌లు పాల్గొని సంతకాల సేకరణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.... సినీ రంగంలోనే కాదు, రాజకీయంగా కూడా బడుగు బలహీన వర్గాల వారికి పెద్దపీట వేసిన నాయకుడు ఎన్టీఆర్, పట్వారి వ్యవస్థను రద్దు చేసి సామాన్యులకు సైతం భూమిపై హక్కును కల్పించిన మహనీయుడు ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ.... సినీ రంగంలో ఎన్నో పాత్రలు పోషించి సినీ రంగానికి వన్నె తీసుకొచ్చిన నటుడు నందమూరి తారక రామారావు, అదే విధంగా తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఖండాలు దాటించి, తెలుగువారి శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు నందమూరి తారక రామారావుకు భారతరత్న ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కేతినేని హరీష్, మిక్కిలినేని మంజుల నరేందర్, మొహమ్మద్ ఆశిఫ్, కన్నెటి పృథ్వి, కూచిపూడి బాలు, కొలికొండ మురళి, నాగండ్ల లక్ష్మణ్, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆస్పత్రి నూతన భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి**

**అధికారులకు జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ ఆదేశాలు**



ఖమ్మం,ఫిబ్రవరి 12, ప్రభాతవార్త : ప్రభుత్వ ఆస్పత్రి నూతన భవన నిర్మాణ మిగులు పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ సోమవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రూ. 34కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న 100పడకల ప్రభుత్వ ఆస్పత్రి భవన నిర్మాణాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పెయింటింగ్ పనులు చివరి దశలో ఉన్నట్లు శానిటేషన్ పనులు ప్రగతిలో ఉన్నాయన్నారు. మిగులు డోర్ల పనులు, విద్యుద్దీకరణ, ఇతరత్రా పనులు 15రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ఆస్పత్రికి చేరుకున్న సామాగ్రిని ఆయన పరిశీలించారు. ఆస్పత్రికి రావాల్సిన పరికరాలు, కావాల్సిన పరికరాల నివేదిక సమర్పించాలన్నారు. అనంతరం మినీ స్టేడియంను సందర్శించి పరిశీలించారు. మిగులు పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. 400మాటర్ల అథ్లెటిక్ ట్రాక్, క్రికెట్ పిచ్ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. లాంగ్ జంప్ కోర్టు, అవుట్ డోర్ ఖోఖో కోర్ట్ పనుల్లో వేగం పెంచాలన్నారు. ప్రభుత్వ కళాశాల, డిగ్రీ కళాశాలలో విలీలవస్థలో ఉన్న భవన కూల్చివేత చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి సత్యప్రసాద్, డిసిహెచ్ఎస్ డా॥ వెంకటేశ్వర్లు, జిల్లా యువజన సంక్షేమ, క్రీడల అభివృద్ధి అధికారి సునీల్‌రెడ్డి, ఆరోగ్య శాఖ ఇఇ ఉమామహేశ్వర్‌రావు, డీఈ విద్యాసాగర్, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాఫర్ బావి అభివృద్ధి పనులను పరిశీలించిన నగర మేయర్

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



సోమవారం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 38వ డివిజన్ ఖమ్మం ఖిల్లా ప్రాంతంలోని జాఫర్ బావి అభివృద్ధి పనులను ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎంతో పురాతనమైన ఈ బావి కాకతీయుల హయాంలో ఈ నిర్మాణం జరిగినిప్పటికీ కాలక్రమమైన భూగర్భంలో కలిసిపోవడం జరిగింది. ఇలాంటి అద్భుతమైన మెట్ల బావి నిర్మాణమును బయటికి తీసి భావితరాలకు మన ఖమ్మం చరిత్ర తెలియాలని, ఖమ్మం ప్రజలకు ఇది ఒక పర్యటక ప్రాంతంగా చేయాలనే ఉద్దేశంతో దీన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందని, త్వరలోనే అందుబాటులో తీసుకొస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలియా శౌకతాలి, ఈఈ కృష్ణాలాల్, ఏఈ నవ్య జ్యోతి, శోభన్ బాబు పాల్గొన్నారు.

## ఘనంగా కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: సోమవారం కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మారణ దినోత్సవం సందర్భంగా వాసవి క్లబ్ సాయి గణేష్ బోనకల్ రోడ్డు వారు అమ్మవారి ఊరేగింపుతో రామాలయం యందు కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వీఎస్ గోల్డెన్ కేసీజీఎఫ్ శ్రేయోభిలాషి కడవెండి శ్రీనివాస్ ఇంర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మల్లిపుల్, విశిష్ట అతిధిగా డిస్ట్రిక్ట్ వీ 106 ఏ గవర్నర్ వన్ గోల్డెన్ కేసీజీఎఫ్ గుమ్మడవెల్లి శ్రీనివాస్, గౌరవ అతిధిగా వీఎస్ కేసీజీఎఫ్ తేలుకుంట్ల ఓంకార్, క్లబ్ అధ్యక్షులు రాయపూడి ఫణి రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి బిజ్జాల విశ్వనాథం, కోశాధికారి దోకుపర్తి నాగేశ్వరరావు, క్లబ్ సభ్యులు తేలుకుంట్ల పురుషోత్తం, లక్ష్మీనారాయణ హాజరైయ్యారు. హాజరైన మహిళలందరికీ పూజ సామాగ్రితో పాటు వేద విజ్ఞాన సమితి ట్రస్టు వారు బొగ్గారపు నరసింహారావు వారి సతీమణి పద్మావతి, భవానీ లలితా సహస్రనామ పుస్తకాలు పంపిణీ చేశారు.

## పంచాయతీల్లో ప్రత్యేక అధికారులు దృష్టి సారించాలి



**- తాగునీటి ఎద్దడిపై ప్రజాప్రతినిధులు గగ్గోలు**

**- విద్యుత్, వైద్య, ఆర్‌డబ్ల్యుయస్ శాఖలపై ఆగ్రహం**

**- నిలదీసిన ప్రజాప్రతినిధులు తడబడుతూ సమాధానాలు**

**- వాడి వేడిగా మండల పరిషత్ సమావేశం**



రఘునాథపాలెం ప్రభాతవార్త, ఫిబ్రవరి 12: రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని పంచాయితీల్లో ప్రత్యేక అధికారులు చొరవ తీసుకొని తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజాప్రతినిధులు డిమాండ్ చేసారు. సోమవారం మండల ప్రజాపరిషత్ సర్వసభ్యసమావేశం మండలాధీశురాలు భూక్యా గౌరి అధ్యక్షతన జరిగింది. మండల స్థాయిలో మొత్తం 22 శాఖల అధికారులు వారివారి నివేదికలు సమర్పించాల్సి వుండగా చాలామంది గైర్హాజరయ్యారు ప్రధానంగా పంచాయితీల్లో సర్పంచ్‌ల స్థానాల్లో నియమితులైన స్పెషల్ ఆఫీసర్లు వారికి కేటాయించిన గ్రామాల్లో ఎప్పటికప్పుడు తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, వీధిదీపాలతో పాటు అభివృద్ధి పనులు పర్యవేక్షించాలని కోరారు. మండల వ్యాప్తంగా 37 గ్రామపంచాయితీలకు 19 మంది స్పెషల్ ఆఫీసర్లను నియమించడం జరిగిందని యంపిడివో రాఘవరావు రామకృష్ణ సమావేశంలో వివరించారు. విద్యుత్, వైద్య, ఆర్‌డబ్ల్యుయస్ శాఖల పనితీరుపై ప్రజాప్రతినిధులు అడిగిన ప్రశ్నావళికి సరైన సమాధానం రాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. పడమటితండ, కామంచికల్లు, జాన్‌పాడ్ గ్రామాల్లో వారం రోజులుగా తాగునీరు సరఫరా జరగక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఎంపిటీసి ఏనుగు ఫణీందర్‌రెడ్డి సమావేశంలో గగ్గోలు పెట్టారు. వ్యవసాయ, పశుసంవర్థక శాఖ, విద్య, ఐకెపి, ఉపాధిహామి, స్త్రీ శిశు సంక్షేమశాఖ, ఆర్ అండ్ బి, ఆబ్కారీ,ఉద్యానవన శాఖల సమీక్ష సందర్భంగా నివేదిక ప్రవేశపెట్టిన తరుణంలో ప్రజాప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు తడబడుతూ ఇచ్చిన సమాధానాలపై ఒకింత అసహనం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జడ్‌పిటిసి ప్రియాంక, తాహశీల్దార్ లూథర్‌ప్రాన్సిస్ వివిధ శాఖల అధికారులు భాస్కర్‌రావు, శ్రీనివాస్, ఆదిత్యరాజు, విశ్వనాథం, శారద, ఇందిర, వైస్ఎంపిపి రవి, చిరంజీవి, ఎంపిటిసి లు లక్ష్మి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జడ్పీ సీఈవోగా వినోద్

**భద్రాద్రి కొత్తగూడెం సీఈవోగా ప్రసన్న రాణి**

ఖమ్మం,ఫిబ్రవరి 12, ప్రభాతవార్త : త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన పలువురు ఉన్నత అధికారులు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఖమ్మం జడ్పీ సీఈవో వివి అప్పారావు సూర్యాపేటకు బదిలీ కాగా, హైదరాబాదులోని టీఎస్ ఐఆర్డీ జెడిఎస్ వినోద్, ఖమ్మం జడ్పీ సీఈవోగా రానున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన జడ్పీ సీఈవో ఎం విద్యాలత హనుమకొండకు బదిలీ అయ్యారు. ములుగు జడ్పీసీవో ప్రసన్నరాణి భద్రాద్రికొత్తగూడెం జడ్పీ సీఈవోగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఖమ్మం డీఆర్డీవో ఎం విద్యాచందన బదిలీ కాగా ఆమె స్థానంలో సన్యాసయ్య బాధ్యతలు చేపట్టనున్నారు. భద్రాద్రి కొత్తగూడెం డీఆర్డీవో మధుసూదనన రాజు సూర్యాపేటకు బదలు అయ్యారు. వీరితో పాటు మధుసూదన్‌రాజు సూర్యాపేటకు బదిలీ అయ్యారు. వీరితో పాటు పలువురు కిందిస్థాయి అధికారులు బదిలీ అయ్యారు.




# అప్రెంటిస్ మేళా విజయవంతం

**-యువత ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి**

**-మణుగూరు ఐటీఐ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్**




*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 12 :* మణుగూరు ప్రభుత్వ ఐటీఐలో సోమవారం నిర్వహించిన ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్ మేళాకు అనూహ్య స్పందన లభించిందని, అప్రెంటిస్ మేళా విజయవంతమైందని ఐటీఐ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్ తెలిపారు. ఆయన సోమవారం మణుగూరు ఐటీఐ ఆవరణలోఏర్పాటు చేసిన అప్రెంటిస్ మేళాలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలు సద్వినియోగం చేసుకుని భవిష్యత్తుకు బంగారుబాటలు వేసుకోవాలని అన్నారు. వివిధ ప్రాంతాల నుండి అప్రెంటిస్ మేళాకు 165 మంది వివిధ ట్రేడ్‌లకు చెందిన ఐటీఐ పూర్తి చేసిన విద్యార్థులు హాజరయ్యారని అన్నారు. ఈ మేళాకు హైదరాబాద్, చెన్నైకు చెందిన సుమారు 10 మంది హోల్డింగ్ ప్రతినిధులు హాజరయ్యారని అన్నారు. 90 మంది విద్యార్థులను అప్రెంటిస్ కోసం ఆయా కంపెనీలకు ఎంపిక చేసుకోవడం జరిగిందని అన్నారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతం మణుగూరులో మేళా ఏర్పాటు చేసి ఐటీఐ పూర్తి చేసిన విద్యార్థులకు ఇలాంటి అవకాశాలు కల్పించడం సంతోషంగా ఉందని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలు యువత సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఈ మేళాను వరంగల్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ బి.సీతారాములు పర్యవేక్షించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఆఫీసర్ కె.శోభన్‌బాబు, మణుగూరు పీవో జీ.రవి, సూపరింటెండెంట్ జ్యోతి రాణి, ఏటీవోలు జీవీ కృష్ణారావు, ఎం.శ్రీనివాసరావు, ఎ.నర్సయ్య, సిబ్బంది నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ రామచంద్రయ్యకు సన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 12 :*



మణుగూరు మండలం కూనవరం గ్రామంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత సకిని రామచంద్రయ్యను సోమవారం బీజేపీ జిల్లా అధ్యక్షులు కే రంగాకిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాటిపాముల ఐలయ్య, పున్నం భిక్షపతి,లింగంపల్లి రమేష్, అరవింద బాబు, ముత్యాల వెంకటేశ్వరరావు, చిర్రా సరస్వతి, ఎర్రోజు నాగమణి, కొమ్ము వంశీ, వెంకన్న, భిక్షపతి, బోగె చందర్‌రావు, భద్రయ్య, మురళీమోహన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు చేపట్టాలి

**-గురుకులం జేఏసీ నాయకులు**


*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 12 :*



రాష్ట్రంలోని ప్రభుత్వ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు, అధ్యాపకులకు పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని గురుకులం జేఏసీ నాయకులు అన్నారు. సోమవారం మణుగూరు ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ (బాలికల)జూనియర్ కళాశాల నందు నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. జీవో నెం.317 ద్వారా పదోన్నతులు, బదిలీల కోసం ఎదురు చూస్తున్నామన్నారు. ఐదేళ్లుగా పని చేస్తున్న ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు పదోన్నతులు, బదిలీలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. రిక్రూట్‌మెంట్‌కు ముందుగానే పదోన్నతులు, బదిలీలు ఇవ్వాలన్నారు. జీవో నె.317ను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచాలన్నారు. అన్ని గురుకులాలకు ఒకే యాజమాన్యం పరిధిలోకి తీసుకురావాలని తదితర సమస్యలు పరిష్కరించాలన్నారు. తొలుత గురుకులం జేఏసీ పిలుపు మేరకు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుకులం జేఏసీ మల్టీ జోన్ వైస్ ప్రెసిడెంట్ వై.గామయ్య, ఏ.పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎక్స్‌లెంట్ విద్యార్థులు

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 12 :*



కొత్తగూడెం సింగరేణి హైస్కూల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ డే పోటీల్లో మణుగూరు ఎక్స్‌లెంట్ స్కూల్ విద్యార్థులు మూడు బహుమతులు గెలుచుకుని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఉపన్యాస పోటీల్లో పి.వేణు ప్రథమ బహుమతి, కవిత్వం పోటీల్లో డి.యశస్వినికి ద్వితీయ బహుమతి, పేయింటింగ్‌లో ఊర్వశికి ద్వితీయ బహుమతి లభించినట్లు పాఠశాల కరస్పాండెంట్ ఎండీ యూసఫ్ షరీఫ్ సోమవారం తెలిపారు. జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గోండ్వానా దండకారణ్య పార్టీ జిల్లా కన్వీనర్‌గా ఇర్ప రవికుమార్

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 12 :*



గోండ్వానా దండకారణ్య పార్టీ జిల్లా కన్వీనర్‌గా ఇర్ప రవికుమార్‌ను నియమించినట్లు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి సోడె వెంకటేశ్వర్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో క్రియాశీలకంగా, చురుకుగా విజయమే లక్ష్యంగా పార్టీ నిర్దేశించిన విధంగా పని చేయాలని ఆయన తెలిపారు. నూతనంగా జిల్లా కన్వీనర్‌గా నియమితులైన ఇర్ప రవికుమార్‌కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## పెండింగ్ డీఏలు వెంటనే విడుదల చేయాలి

**-మణుగూరు మండల యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి మీరా హుస్సేన్**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 12 :*



రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలు వెంటనే విడుదల చేయాలని మణుగూరు మండల యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి మీరా హుస్సేన్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు జెడ్పీ కో-ఎడ్యూకేషన్ హైస్కూల్‌లో జరిగిన యూటీఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రమోషన్లు, బదిలీల ప్రక్రియ ప్రభుత్వం వెంటనే నిర్వహించాలన్నారు. మెగా డీఎస్సీ రీ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని, ఖాళీలు పూర్తయ్యే వరకు విద్యా వలంటీర్లను నియమించాలని అన్నారు. నూతన పీఆర్సీని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో తోట విజయలక్ష్మీ, ఇంద్రసేనారెడ్డి, కుమారస్వామి, శ్రీనాథ్. బాయమ్మ, కృష్ణమూర్తి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## మండలానికి రూ 1.60కోట్లు మంజూరుచేసిన ఎమ్మెల్యే

*అశ్వాపురం,ఫిబ్రవరి12,ప్రభాతవార్త.*

పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మండల అభివృద్ధి పనులకు 40సీసీ రోడ్ల నిర్మాణానికి 1.60కోట్ల రూపాయలు ప్రత్యేక నిధుల మంజూరు చేయడంపట్ల ఎంపీపీ ముత్తినేని సుజాత హర్షం వ్యక్తం చేశారు.మండలంలోని 24గ్రామ పంచాయతీలలో నిధులను వెచ్చించి సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు.

## గావ్ చలో అభియాన్

*కరకగూడెం,ప్రభాతవార్త:*



కరకగూడెం మండలం లోని పలుగ్రామాల్లో బీజేపీ మండల పార్టీ ఆధ్వర్యంలో గావ్ చలో అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా జిల్లా బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు కేవి రంగా కిరణ్,ప్రధాన కార్యదర్శి తాటిపాముల అయిలయ్య,అధికార ప్రతినిధి శ్రీరాం చంద్రయ్య,పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ గ్రామాన ప్రచారం ద్వారా ప్రజలు ఎదుర్కుంటున్న సమ్యసలను,సవాళ్లను అర్థం చేసుకొని సమగ్ర నివేదికను రూపొందించి రాష్ట్ర నాయకత్వానికి అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరిగి బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంగన పల్లి నాగేశ్వరరావు,కొమ్ము వంశీ,పున్నం బిక్షపతి,దంతులూరి రామచంద్రరాజు,దూళిపూడి శివప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## అడవి జంతువులను వేటాడేందుకు కరెంటుతీగలు అమరిస్తే కఠినచర్యలు

*అశ్వాపురం,ఫిబ్రవరి12,ప్రభాతవార్త.*

అడవి జంతువులను వేటాడేందుకు కరెంటు తీగలు అమరిస్తే కఠిన చర్యలు చేపడతామని సీఐ రవీందర్ హెచ్చరించారు. భూపాలపల్లి జిల్లాలో కూంబింగ్‌లో పాల్గొన్న కానిస్టేబుల్ కరెంటు తీగలు తగిలి మృతిచెందడం బాధాకరమన్నారు. పంటచేలను అడవి జంతువుల బారినుండి కాపాడుకునేందుకనే నెపంతో మండలంలో ఎవరైనా రైతులు కరెంటు తీగలు అమర్చినా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సమాచారం అందించిన వారి పేరు గోప్యంగా వుంచుతామని తెలిపారు.

## జంతువుల వేటకు విద్యుత్ వైర్లు అమరిస్తే కఠిన చర్యలు

*పినపాక, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త*

అడవీ జంతువుల వేటలో ప్రమాదకరమైన విద్యుత్ తీగలను వాడినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏడూళ్ల బయ్యారం సిఐ శివప్రసాద్ హెచ్చరించారు. మండల పరిధిలో ఎవరైనా వ్యక్తులు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడినట్లయితే స్థానిక పోలీసు వారికి సమాచారం అందించాలని ఆయన కోరారు. వన్యప్రాణులను వేటాడి చంపడం నేరమని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. విద్యుత్ తీగలను అమర్చిన ప్రాంతాలను గుర్తించలేని పరిసర ప్రాంతాల్లో సంచరించే రైతులు, జంతువులు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మరణించే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు. భూపాలపల్లి జిల్లాలో పోలీసు సిబ్బంది నిర్వహిస్తున్న కానిస్టేబుల్ అడవిలో జంతువుల వేట కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు తగిలి షాక్‌కు గురై అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని అన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అటవీ శాఖ అధికారులు సమన్వయంతో తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# చెత్త-ప్లాస్టింగ్ చేరకుండా డ్రైనేజీలో పెన్సింగ్



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
ఇల్లెందు పట్టణంలోని బుగ్గవాగులోకి డ్రైనేజీ ద్వారా వస్తున్న చెత్త-ప్లాస్టిక్ వంటివి చేరకుండా పట్టణంలోని ఆర్‌సీఎం చర్చిఎదురుగా ఉన్న డ్రైనీజీలో ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేశారు. సోమవారం ఈ మేరకు ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ పట్టణ ప్రజలు డ్రైనీజీలలో చెత్తా-చెదారాన్ని వేయడం వల్ల బుగ్గవాగులో కలిసి దుర్వాసన వెదజల్లుతుందని అన్నారు. ఎంతో కష్టపడి మురుగును సైతం లెక్కచేయకుండా పారిశుద్ధ్య కార్మికులు డ్రైనేజీలను శుభ్రం చేస్తున్నారని వరి శ్రమను వృథాకానివ్వద్దని పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డ్రైనేజీలలో వేసిన చెత్తద్వారా మురుగు నీరు ఎక్కడికక్కడే నిలిచిపోవడంతో పాటు వర్షాలు సంభవిస్తే నీరుపోకుండా ఇబ్బందులు పడే అవకాశముందని అన్నారు. ప్రజలు చెత్తా చెదారాన్ని, ప్లాస్టిక్ బాటిల్లను, కవర్లను చెత్తసేకరణకు వచ్చే వాహనాల్లో తడి, పొడి చెత్తవేరు చేసి వేయాలని తద్వార పట్టణ పరిశుభ్రంగా ఉంటుందని తెలిపారు. అనంతరం డ్రైనీజీ ద్వారా చెత్త-ప్లాస్టిక్ బుగ్గవాగులో కలవకుండా ఇనుప పెన్సింగ్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అంకుశ్‌షావలి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఈ ఉపాధ్యాయులు బడికి రారు



**కరకగూడెం,ప్రభాతవార్త:**
సమాజంలో తల్లి దండ్రుల తరువాత విద్యార్థులకు ఉపాద్యాయుల పాత్ర అత్యంత కీలకమైనది.ఒక విద్యార్థి బావి తరాలకు మార్గ నిర్దేశకులుగా నిలబడాలంటే ఉపాద్యాయులు లేనిది ఏది సాధ్యం కాదు.కానీ గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే పంతుల్ల పరిస్థితి అద్వానంగా మారిందని చెప్పడానికి ఇది నిలువెత్తు నిదర్శనంగా మారింది.మండలంలోని బర్లగూడెం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాద్యాయురాలు సోమవారం స్కూల్‌కు రాలేదు.కానీ విషయం తెలియని చిన్నారులు మాత్రం మేడం వస్తారని, పాఠాలు బోదిస్తారని మద్యహ్నాం వరకు ఎదురుచూస్తూనే ఉన్నారు.సదరు ఉపాద్యాయురాలు ప్రతి నిత్యం గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాద్యాయులు సుదూర ప్రాంతాలైన ఖమ్మం,కొత్తగూడెం.భద్రాచలం లాంటి పట్టణకేంద్రాల్లో నివాసముంటు నెలకు 25 రోజులే కొనసాగే పాటశాలలకు కూడా సక్రమంగా వచ్చి విద్యాబోధన చేసే పరిస్థితి కొరవడిందని విద్యార్థుల తల్లి దండ్రులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.కరకగూడెం మండలంలో 16 గ్రామ పంచాయితీలలో 25 ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 44 మంది టీచర్లు విధులు నిర్వహిస్తు ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాలలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్ర 4 గంటలవరకు,ఉన్నత పాఠశాలలు ఉ.9.45 నుండి సాయంత్రం 4.45 గంటల వరకు ఉన్న సమయ పాలన నిబందనలను తుంగలో తొక్కుతున్నారు.ఉపాద్యాయలు ఉదయం లేటుగా వచ్చి మళ్లీ సాయంత్రం బస్సు వెళ్లిపోతుందని బయంతో మళ్లీ గంట ముందు ఇంటి బాట పడుతున్నారు.

### సమయపాలన పాటించని టీచర్లు.

చాలా మంది ఉపాద్యాయులు నెలకు కనీసం పదిరోజులు కూడా సక్రమంగా పాఠశాలకు సమయానికి వచ్చివెళ్లిన దాఖలాలు ఉండవంటే అతిశయోక్తి కాదేమో కరకగూడెం మండలంలో అపార అనుభవం ఉన్న ఉపాద్యాయులు పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నా విద్యార్థుల తల్లిదండ్రుల మనసు మాత్రం దోచుకోలేక పోతున్నారు..

### మాకు సమాచారం లేదు.

కరకగూడెం మండలంలోని బర్లగూడెం ప్రథమిక పాఠశాల ఉపాధ్యాయులు సోమవారం పాఠశాలకు రాని విషయం తమకు సమాచారం లేదు.ఒక వెళ రాలేని సందర్భంలో సెలవు కోరుకుంటే కరకగూడెం కాంప్లెక్స్‌కు సమాచారం ఇవ్వాలి సంబదిత అధికారులతో మాట్లాడి ఆరోజు వేరే ఉపాధ్యాయులను అక్కడికి పంపిస్తాము గడ్డం మంజూల కరకగూడెం కాంప్లెక్స్ ఎచ్ఎమ్

## ఘనంగా మార్కండేయ జయంతి

**ప్రభాతవార్త-కరీమాబాద్:**
జిల్లా పోపా పద్మశాలి అఫిషియల్స్ అండ్ ప్రొఫెసనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పోపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీమంతుల శ్రీనివాస్ హాజరై పూల మాలతో మార్కండేయ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీమంతుల శ్రీనివాస్ మాట్లాడుతూ పద్మాశాలి వంశ మూలపురుషుడు మార్కండేయుడు అని,చిరంజీవి అని సృష్టికి ఆది వంశమని అన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి : ఎన్‌డి



**గుండాల, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :**
స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమొక్రసీ పార్టీ నాయకులు కోరం సీతారాములు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బందికి రెగ్యులర్ పోస్టులు రావడంవల్ల ఖాళీలు ఏర్పడ్డాయని తక్షణమే ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. వైద్యశాలకు ప్రభుత్వ వైద్యురాలిని నియమించాలని ఈ మారుమూల ప్రాతంలో సిబ్బందిని తక్షణమే నియమించి మెరుగైన సేవలందించాలన్నారు. గతంలో మంజూరైన పోస్టుమార్టం సెంటర్‌ను ప్రారంభించాలని కోరారు. ఈ సమావేశంలో ఈసం కృష్ణ, యాసారపు వెంకన్న, అజ్‌గర్, పర్షక రవి పాల్గొన్నారు.

## ఆదివాసీ గ్రామాల సమస్యలపై ప్రత్యేక దృష్టి

### మండల పంచాయతీ అధికారి కె.వెంకటేశ్వరరావు

**పినపాక, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**
మండల పరిధిలోని వలస ఆదివాసీ గ్రామాల్లో ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు మండల పంచాయతీ అధికారి కె.వెంకటేశ్వరరావు తెలిపారు. జానంపేట గ్రామ పంచాయతీలోని



సుందరయ్య వలస ఆదివాసీ గ్రామంలో సోమవారం పంచాయతీ కార్యదర్శితో కలిసి స్థానిక ఆదివాసీ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించారు. గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉండడంతో గతంలో ఉన్న బోరుబావికి మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. మంచినీటి సమస్య పరిష్కారం కోసం కొత్తమోటారు తెప్పించి నీరు అందించే ప్రయత్నం చేశారు. గ్రామంలోని అంగన్‌వాడీ భవనాన్ని పరిశీలించారు. దుగినేపల్లి గ్రామంలో గత కొంతకాలం నుంచి ప్రజలు డ్రైనేజీ సమస్యతో తీవ్ర ఇబ్బంది పడడంతో సమస్య పరిష్కారం కోసం జేసిబి సాయంతో బురదనీరు లేకుండా డ్రైనేజీ సమస్య పరిష్కరించారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను నేరుగా పంచాయతీ కార్యదర్శికి లేదా తనదృష్టికి గాని తీసుకు రావాలన్నారు. పాతరెడ్డిపాలెం, సింగిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీల్లో పైపులైన్ లీకేజీ పనులు పరిశీలించారు. కార్యదర్శులు నాగిని, అనూష, కృష్ణమూర్తి, ఆశోక్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.




## ఆర్యవైశ్యసంఘ పట్టణాధ్యక్షుడిగా ఆర్వపల్లి రాధాకృష్ణ

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**



ఇల్లెందు పట్టణ ఆర్యవైశ్య సంఘ పట్టణ అధ్యక్షుడిగా ప్రముఖ విద్యావేత్త మార్గదర్శిని పాఠశాల డైరెక్టర్ ఆర్వపల్లి రాధాకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు సోమవారం ఐత ఫంక్షన్ హాల్‌లో సంఘం మండల అధ్యక్షులు గౌరిశెట్టి కృష్ణ, మాజీ పట్టణ అధ్యక్షుడు పాబోలో మణికిరణ్ ఆధ్వర్యంలో సంఘం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షపదవికి ఎన్నికలు నిర్వహించగా ఏకగ్రీవంగా సంఘం సభ్యలంతా ఆర్వపల్లి రాధాకృష్ణను పట్టణ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన పట్టణ అధ్యక్షుడిగా ఎన్నికైన ఆర్వపల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పట్టణ అధ్యక్షుడిగా ఏకక్రీవంగా ఎన్నుకున్నందుకు సంఘ సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. అందరి సహకారంతో ఆర్యవైశ్య సంఘం అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. అందరికీ ఎల్లవేలలా అందుబాటులో ఉంటానని అన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన రాధాకృష్ణకు జిల్లా, రాష్ట్ర సంఘం నాయకులు అభినందనలు తెలిపారు.

## టేకులపల్లి సీఐగా సురేశ్ బాధ్యతల స్వీకరణ



**ఇల్లెందు టౌన్(టేకులపల్లి):**
టేకులపల్లి నూతన సీఐగా తాటిపాముల సురేశ్ సోమవారం బాధ్యతలను స్వీకరించారు. అనంతరం డీఎస్పీ రమణమూర్తిని మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల రక్షణలో బాగంగా ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టరిత్యా ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని అన్నారు. గతంలో ఇదే స్టేషన్‌లో ఎస్సైగా పనిచేశారు.

## ప్రమాదవాశాత్తు ఇసుకలారీలో మంటలు



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
భద్రాచలం నుంచి ఇసుక ఖమ్మంవైపు ఇసుకను తరలిస్తున్న లారీలో ఇల్లెందు మండలం లలితాపురం సమీపంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అటుగా వెళ్తున్న వాహనదారులు, స్థానికులు గమనించి డ్రైవర్‌కు సూచించడంతో వెంటనే లారీని నిలుపదల చేశాడు. లారీటైర్లు పూర్తిగా అంటుకోవడం మంటలు ఎగిసిపడుతుండటంతో స్పందించిన స్థానికులు మంటలను ఆర్పారు. అప్పటికే లారీ టైర్లు పూర్తిగా అగ్నికి దగ్దమయ్యాయి.

## వెలుగుచిమ్ముతున్నా...చిమ్మచీకటే !

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**



ఇల్లెందు పట్టణంలోని బుగ్గవాగు సమీపంలో ప్రధాన రహదారి పక్కనే ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ వెలుగులు వృథాగా మారాయి. స్ట్రీట్ లైట్‌ను ఆనుకునే వృక్షం ఉండటంతో నాలుగు భారీ లైట్లు వెలుతురును విరజిమ్ముతున్నా చెట్టుపైనా వెలుతురంతా పడుతుండటంతో స్ట్రీట్‌లైట్ వృథాగా మారిందనే చెప్పొచ్చు. పురపాలక ఛైర్మెన్ స్పందించి వృక్షాన్ని తొలగించకుండా కనీసం కొమ్మలనైనా తొలగిస్తే ఇటు కొత్తబస్టాండ్, స్టేషన్‌బస్తీ, జేబీఎస్‌స్కూల్, బుగ్గవాగుమీదుగా పాతబస్టాండ్ వెల్లే ప్రజలకు ఎంతో దోహదపడుతుందని ప్రజలు పేర్కొంటున్నారు. చెట్టుమొత్తం వెలుతురును అడ్డుకుంటుండంతో అటుగా వెల్లే ప్రజలు ఇబ్బందులు పడుతున్న క్రమంలో స్ట్రీట్‌లైట్ ద్వారా విరజిమ్మే వెలుతురు నిరూపయోగం కాకుండా ఆలోచించాలని ప్రజలు, స్థానికులు పేర్కొంటున్నారు.

# జివో నం.317 పరిష్కరించాలి

## నల్లబ్యాడ్జిలతో నిరసనచేస్తున్న గురుకులాల ఉపాధ్యాయులు

దమ్మపేట రూరల్,ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త) :



ప్రభుత్వవివిద గురుకులాలలో పనిచేసే షుమారు20వేల మంది ఉపాధ్యాయుల ప్రమోషన్స్,బదిలీలు అనంతరమే నూతన నియామకాలు చేపట్టాలని, ప్రధమంగా జివో నంబర్ 317ను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురుకులాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సూతకాని శ్యామ్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయర మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలని అన్నారు.రాష్ట్రంలోని అన్ని గురుకుల సంస్థలను ఒకే యాజమాన్యం క్రిందికి తీసుకువచ్చి ప్రతి ప్రభుత్వ జివోను పకడ్బంధీగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. దీంతో పాటుగా అన్ని గురుకుల సంస్థలకు ఒకే కాలనిర్ణయపట్టిక ,ఒకటే స్టాఫ్ ప్యాటర్న్,ప్యారిటీ స్కేల్స్ వర్తించే విధంగా చూడాలన్నారు. డైరెక్ట్ రిక్యూట్మెంట్ ద్వారా నియామకం పొందిన వారికి పే మరియు సర్వీస్ ప్రొటెక్షన్ అమలు చేయాలన్నారు. సెలవు దినాల్లో విధులు నిర్వహించిన వారికి ప్రత్యామ్నాయంగా వీక్లీ హాఫ్‌లు ఇవ్వాలని,ప్రభుత్వ ఉద్యోగులకు కూడా హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, రాత్రి సమయాలలో పాఠశాలలయందు బస చేసే విధానాన్ని ఎత్తివేయాలన్నారు. వీటితో పాటుగా అనేక ఉద్యోగ సమస్యలపై ఉద్యోగ జెపిసి ఆధ్వర్యంలో చేసే నిరసన కార్యక్రమాన్ని ప్రతి గురుకుల ఉద్యోగులు జయప్రదం చేయాలన్నారు. మద్దతుగా అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు సంఘీభావం తెలపాలన్నారు.




## నాలుగు లేబర్‌కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలి



అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త):

కేంద్రప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్మికులు ఎంపిడిఓ శ్రీనివాసరావును కలిసి సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వ అవలంబిస్తున్న కార్పొరేట్ మతోన్మాద విధానాలను వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 16న జరుగు దేశవ్యాప్త సమ్మెలో గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొనాలని అన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, పర్మినెంట్ చేయాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో పరిష్కారం కాని ఇఎస్ఐ పిఎఫ్ తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఆరు గ్యారెంటీ పథకంలో పంచాయతీ కార్మికులకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అనంతరం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ వద్ద సంతకాల సేకరణ జరిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నర్సింహారావు, అప్పన్న, నందు, వెంకన్న, నరసారావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## జంతువుల వేటకు విద్యుత్ తీగలు అమర్చవద్దు

### విద్యుత్ తీగలు అమరిస్తే కఠిన చర్యలు తప్పవు

అశ్వారావుపేట అర్బన్/దమ్మపేట, (ప్రభాతవార్త):





అడవి జంతువులను వేటాడటానికి ఎవరైనా విద్యుత్ తీగలను అమరిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అశ్వారావుపేట ఎస్ఐ పి శ్రీకాంత్, దమ్మపేట ఎస్ఐ కిషోర్‌రెడ్డిలో సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు ఎస్ఐలు మాట్లాడుతూ అశ్వారావుపేట, దమ్మపేట మండలాల్లో అడవి జంతువులను వేటాడటానికి ఎవరైనా కరెంట్‌వైర్‌లు అమర్చినట్లు మా దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. విద్యుత్ తీగలను ఏర్పాటు చేయడం వలన పంట పొలాలకు వెళ్ళే రైతులు, పశువుల కాపరులు మరియు జంతువులు విద్యుత్‌షాక్‌కు గురై ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. మండలంలో గతంలో కూడా ఇటువంటి ఇలాంటి సంఘటనలు జరిగాయన్నారు. కావున ఇటువంటివి పునరావృతం కాకుండా ఉండేందుకు గాను జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఆదేశాల మేరకు కఠిన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇటీవల భూపాలపల్లిలో కూబింగ్ ఆపరేషన్‌లో అక్రమంగా పెట్టిన కరెంట్ తీగలు తగిలి ఓ కానిస్టేబుల్ ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఎవరైనా వ్యక్తులు ఇలా అక్రమంగా కరెంట్ తీగలు అమరిస్తే పోలీస్‌లకు సమాచారం ఇవ్వాలని అట్టి వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని పేర్కొన్నారు.

## దేశ ప్రధానిగా రాహుల్‌గాంధీని చేసేంత వరకు కృషిచేస్తాం

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త) :

కేయూలో హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షుడు అల్వాల కార్తిక్ ఆధ్వర్యంలో వరంగల్ పార్లమెంట్ ఇన్‌చార్జిలుగా గొట్టిముక్కల రమాకాంత్‌రెడ్డి నియమితులు కాగా హన్మకొండ జిల్లా యూత్‌కాంగ్రెస్ సభ్యులు, యూనివర్సిటీ విద్యార్థులు వివిధ మండలాల అధ్యక్షుల సమక్షంలో ఆయనను సోమవారం ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఏవిధంగా కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడానికి విద్యార్థులు, యూత్‌కాంగ్రెస్‌నాయకులు కృషి చేశారో అదేవిధంగా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అధిష్ఠానం నియమించిన ఎంపీ అభ్యర్థులను పార్లమెంట్‌కు పంపించేంత వరకు బాధ్యత వహిస్తూ విద్యార్థులు, మేధావులు, ఉద్యోగులు పోరాడి దేశ ప్రధానిగా రాహుల్ గాంధిని చేసేంత వరకు మావంతు కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో పల్లె రాహుల్‌రెడినడ, భీమా వినయ్‌కుమార్, రంగు సుదీర్, రాంకిగౌడ్, పరిణామ్ అరుణ్‌రెడ్డి, సేవాగ్, వరుణ్‌బాబు, జన్ను పృథ్వి, పాషా, సుందర్, నాయకులు కుమార్, రమేష్ టోని, పవన్‌కల్యాణ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి: నగర మేయర్



ఖమ్మం కార్పొరేషన్ (ప్రభాతవార్త):

నందమూరి తారక రామారావుకి భారతరత్న ప్రకటించాలని సంతకాల సేకరణ ఖమ్మం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు శారు. సంతకాల సేకరణ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలుగు మాట్లాడే వారు ఉన్నారని, దేశానికి పరిచయం చేసిన వ్యక్తి నందమూరి తారక రామారావు అని, తెలుగు జాతి గర్వపడేలా అనేక సహాయ సంక్షేమ కార్యక్రమాలను ఏర్పాటు చేసి సహాయం అందించారు. అలాంటి మహానుభావుడికి ఇప్పుడు ఉన్నటువంటి కేంద్ర ప్రభుత్వం వారికి భారతరత్న ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ కర్నటి కృష్ణ, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి ప్రసాదరావు, చిరుమామిళ్ల నాగేశ్వరరావు, కేతినేని హరీష్, ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగాన్ని విస్మరించిన బడ్జెట్

ఖమ్మం కార్పొరేషన్ (ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్ కేటాయింపుల్లో విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేశారని, తక్షణమే బడ్జెట్ కేటాయింపులకి సవరణలు చేసి విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడిఎస్‌యూ) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్దల గల బైపాస్ రోడ్డుపై నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జాతీయ నేత ఎస్.నాగేశ్వరరావు, పిడిఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఆజాద్‌లు మాట్లాడుతూ.. తక్షణమే బడ్జెట్ ప్రతిపాదనలకు సవరణ చేసి, ప్రొఫెసర్ కొఠారి కమిషన్ ప్రతిపాదించిన విధంగా రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని సూచించారు. లేనియెడల గత ప్రభుత్వం మాదిరిగా ఈ ప్రభుత్వం కూడా విద్యార్థులు నిరసనలకు గురి కావాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.వెంకటేష్, నాయకులు లాల్ పాషా, ప్రసాద్, శ్రీకాంత్, ప్రవీణ్, సురేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి చాంపియన్‌షిప్‌కు ఎంపిక



దమ్మపేట, ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త):

మండల పరిధిలోని అంకంపాలెం గిరిజన గురుకుల బాలికల ఆశ్రమ పాఠశాలకు చెందిన విద్యార్థిని రాష్ట్ర స్థాయి చాంపియన్‌షిప్‌లో గోల్డ్ మెడల్ సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కాబడింది. పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న రవ్వ గీత హర్షిని అండర్-15 స్థాయిలో రాష్ట్ర స్థాయిలో హన్మకొండలో జరిగిన చాంపియన్ షిప్‌లో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించింది. ఈ క్రమంలో ఈనెల 26వ తేదీ నుండి మార్చి 5వ తేదీ వరకూ పంజాబ్ రాష్ట్రం పటియాలలో జరిగే జాతీయ స్థాయి రెజ్లింగ్ చాంపియన్‌షిప్‌కు ఎంపికైంది. ఈ మేరకు సోమవారం భద్రాచలం ఐటీడిఏ పిఓ ప్రతీక్‌జైన్‌ను కలుసుకోగా ఆయన హర్షినిని అభినందించారు. జాతీయ స్థాయిలో కూడా గోల్డ్‌మెడల్ సాధించాలని ఐటీడిఏ పిఓ ఆకాంక్షించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ మనెమ్మ, ఎపిఓ డేవిడ్‌రాజు, స్పోర్ట్స్ ఆఫీసర్ బొల్లి గోపాలరావు, ఎఎస్ఓ వెంకటనారాయణ, అంకంపాలెం ప్రధానోపాధ్యాయులు టి వెంకటేశ్వర్లు, పిఇటి రవి తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

కలెక్టరేట్(మట్టెవాడ), (ప్రభాతవార్త) :

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన సకాలంలో పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. వరంగల్ జిల్లా కలెక్టర్ సమావేశ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో ప్రజలనుంచి వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన సకాలంలో పరిష్కరం చాలని అధికారులకు సూచించారు. ఈసందర్భంగా ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 53దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూశాఖ, మున్సిపాలిటీకి ఎక్కువగా ఫిర్యాదులు రావడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు అశ్విని తానాజీ వాకాడే, ఆర్డీవో వాసుచంద్ర, డీఆర్‌డీఏ పీడీ సంపత్‌రావు, పాల్గొన్నారు.

# మంగీలాల్ పట్టుదలతో కొలువుదీరిన హన్మంతుడు

## 5ఏళ్ళ ఎదురుచూపులకు స్వస్తి

కారేపల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

ఆ గ్రామానికి బొడ్రాయి ప్రతిష్ఠించాలని తరాల నుండి ఎదురుచూస్తున్న ఆ కార్యక్రమం మాత్రం పూర్తి కావడం లేదు. సుమారు 5ఏళ్ళ క్రితం ఆలయం నిర్మించిన విగ్రహ ప్రతిష్ఠకు మాత్రం సాధ్యం కాలేదు. అన్నింటినీ తన సంకల్పంతో పూర్తి చేశాడు. సింగరేణి సొసైటీ వైస్ చైర్మన్ సొసైటీ డైరెక్టర్ ధారావత్ మంగీలాల్, మండల పరిధిలోని కొత్తతండా గ్రామంలో గత 3రోజుల క్రితం అంగరంగ వైభవంగా శ్రీ అభయాంజనేయ, నాభిశజల, ముత్యాలమ్మ, పోతురాజు దేవత విగ్రహాలు ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు.



రగ్రామంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలంటే ఊరు మొత్తం ఏకతాటిపైకి వచ్చి ఆర్థికపరమైన అంశంలో తమ శక్తి మేరకు సహాయ సహకారాలు అందిస్తారు. ఇక్కడ ఏళ్ళ తరబడి కార్యక్రమం నిర్వహివచాలని అనుంటున్నా, అనేక కారణాల వల్ల తరాలు మారుతున్నా సాధ్యం కావడం లేదు. గ్రామస్తులందరూ ఈ కార్యక్రమం నిర్వహించడం మంగిలాల్ వల్లనే సాధ్యమౌతుందని పట్టుబట్టారు. దీంతో పాటుగా సుమారు 5సంవత్సరాల క్రితం ఆలయాన్ని నిర్మించారు. కానీ ఆంజేయస్వామి ప్రతిష్ఠకు మాత్రం నోచుకోకుండా అలాగే ఉండిపోయింది. వీటిని అన్నింటిని గమనించిన సొసైటీ వైస్ చైర్మన్ ధారావత్ మంగీలాల్ అచ్చమ్మ దంపతులు సంకల్పించుకొని, ఆ భగవంతుడే తనకు అవకాశం కల్పించిన విధంగా సుమారు రూ. 15లక్షలతో 3 రోజుల పాటు వేదమంత్రాలతో అంగరంగ వైభవంగా ప్రతిష్ఠ చేసి శ్రీ సీతారామచంద్రమూర్తి శాంతి కళ్యాణం నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలు సైతం మంగీలాల్ సేవా భక్తికి అభినందనలు తెలిపారు.

# అగ్రిగోల్డ్ ఆస్తులు వేలం వేసి బాధితులకు డబ్బులు చెల్లించాలి

వైరా, ఫిబ్రవరి12,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలోని అగ్రిగోల్డ్ ఆస్తులను వేలం వేసి అగ్రిగోల్డ్ బాధితులకు డబ్బులు చెల్లించి న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర అగ్రిగోల్‌నడ బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్.బాలమల్లేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని ముగ్దం భవనంలో అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్రం కమిటీ సమావేశం సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుడిమెట్ల రజిత అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎన్.బాలమల్లేష్ మాట్లాడుతూ 1995లో ప్రారంభించిన అగ్రిగోల్డ్ కంపెనీలో డిపాజిట్ చేస్తే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి డిపాజిట్ల పేరుతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో సుమారు రూ.5వేల కోట్లను వసూలు చేశారని, ఆ డబ్బులతో కొన్ని కంపెనీలను ప్రారంభించారని, స్థలాలు, రిసార్ట్స్ నిర్మించారని తెలిపారు. 2015 సంవత్సరంలో డిపాజిట్‌దారులకు డబ్బులు తిరిగి ఇవ్వకుండా అగ్రిగోల్డ్ మేనేజ్మెంట్ చేతులెత్తేసిందని అన్నారు. మెనేజ్మెంట్‌ను అరెస్ట్ చేసి గత ప్రభుత్వాలు చేతులు దులుపుకున్నారని, తమ కష్టార్జితాన్ని నష్టపోయామని, మోసపోయామనే బాధతో కొంతమంది డిపాజిట్‌దారులు, ఏజెంట్లు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది డిపాజిట్‌దారులు వారిని చేర్పించిన ఏజెంట్ల ఇళ్ళ మీద దాడులు చేసి కొట్టారని, డిపాజిట్‌దారులు ఒత్తిడితో రాష్ట్ర ప్రభుత్వాలు అగ్రిగోల్డ్ ఆస్తులను జపునత చేసి



బాధితులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కాని ఆచరణలో ఒక ఆంధ్రప్రదేశ్‌లో తప్ప ఎక్కడ డిపాజిట్‌దారులకు డబ్బులు రాలేదని, తెలంగాణ రాష్ట్రంలో అగ్రిగోల్డ్ కంపెనీలో డిపాజిట్‌దారులు, ఏజెంట్లు మొత్తం దాదాపు 5లక్షల మంది ఉన్నారని, వారి మొత్తం డిపాజిట్లు రూ.500కోట్లు వరకు ఉంటాయని, తెలంగాణ రాష్ట్రంలో అగ్రిగోల్డ్ ఆస్తులు రూ.1000కోట్లకు పైగా ఉంటాయని, అగ్రిగోల్డ్ కంపెనీల మూతబడి ఏడు సంవత్సరాలు గడిచినా తెలంగాణ అగ్రిగోల్‌నడ బాధితుల సమస్యలను పరిష్కారం కాకపోవడంతో అనేక మంది బాధితులు, ఆత్మహత్యలు చేసుకున్నారని, వారి పరిస్థితి హృదయవిదారకంగా ఉన్నాయని అన్నారు. అదేవిధంగా అగ్రిగోల్డ్ ఆస్తులు కొంతమంది ఆక్రమించుకొని వేరే వారికి బదిలీ చేసుకున్నారని, కోర్టులో కేసులు నడుస్తున్నాయని, అగ్రిగోల్డ్ బాధితులు ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కలిసినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అగ్రిగోల్డ్ కంపెనీ ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని వాటిని వేలం వేసి డిపాజిట్‌దారులకు తక్షణమే తెలంగాణ ప్రభుత్వం డబ్బులు చెల్లించి బాధితులను ఆదుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అగ్రిగోల్డ్ బాధితుల సమస్యల పరిష్కారానికి ఉన్నత అధికారులతో హైపవర్ కమిటీ ఏర్పాటు చేయాలని, కంపెనీ ఫౌండర్ డైరెక్టర్, వారి కుటుంబ సభ్యులు, వారి బినామీ పేర్ల మీద ఉన్న సకల ఆస్తులను అటాచ్మెంట్ చేసి అగ్రిగోల్డ్ యాజమాన్యం రియల్ ఎస్టేట్ వెంచర్‌లో ప్లాట్లను కొనుగోలు చేసిన వారందరికి రిజిస్ట్రేషన్ చేసి స్వాధీనం చేసుకోవాలని అగ్రిగోల్డ్ మోసాల వలన చనిపోయిన కుటుంబాలకు రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియో చెల్లించాలని, అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సానుభూతితో అర్థం చేసుకొని అగ్రిగోల్డ్ ఆస్తులను వేంట వేసి బాధితులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గోగుల వెంకటేశ్వర్లు, రాష్ట్ర కోశాధికారి మద్దినేని రామారావు, కార్యవర్గ సభ్యురాలు నల్లబోలు సునీత, అనసూర్య, హైమావతి, లక్ష్మీ, రాజకుమారి, రాజు, పావనరావు, గోపి, క్రిష్ణారావు, సుధాకర్, నాగేశ్వరరావు, పి.పూర్ణ, ఎస్‌డి.పాషా, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# 16న జరిగే గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

కొణిజర్ల, ఫిబ్రవరి12,ప్రభాతవార్త:

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర ప్రజా కార్మిక రైతు సంఘాల పిలుపులో భాగంగా ఫిబ్రవరి16న జరుగు గ్రామీణ భారత్ బంద్‌లో ప్రజలు పాల్గొని జిల్లా బంద్‌ను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం కోరారు. సిపిఎం కొణిజర్ల మండల కమిటీ విస్తృత సమావేశం లక్ష్మీపురం గ్రామంలో సోమవారం చింతపలిలన ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ సంక్షోభానికి కారణమైన బిజెపి ప్రభుత్వం, కార్మికులకు ఉన్న హక్కులను తొలగించి పని గంటలు పెంచి పనికి తగ్గ వేతనాలు ఇవ్వకుండా ప్రజల హక్కులను కాళరాస్తుందని విమర్శించారు. గ్రామీణ భారత్ బంద్ సందర్భంగా ప్రజలందరిని భాగస్వామ్యం చేసే బాధ్యత ప్రతి ప్రజా సంఘాలు, కమ్యూనిస్టు కార్యకర్తపై ఉందని



ఆయన తెలిపారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో మతతత్వ పార్టీ కార్పొరేట్ అనుకూల విధానాల అనుసరిస్తున్న బిజెపిని గద్దె దించడమే లక్ష్యంగా ప్రజలు తీర్పు ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. 16న వామపక్ష ప్రతిపక్ష పార్టీలు, కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో గ్రామగ్రామాన బంద్‌తో పాటు మండల కేంద్రంలో జరుగు ర్యాలీ ప్రదర్శన బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ, మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, మండల నాయకులు కొప్పుల కృష్ణయ్య, కట్టా రాంబాబు, తాళ్ళపల్లి విజయ, తాతా పద్మ, బానోతు హరిచంద్, ధరావత్ సంధ్యానాయక్, షేక్ మహబూబ్‌అలి, దుగ్గినేని అజయ్‌కుమార్, షేక్ సైదా, పంచాక్షరి రామయ్య, తాతా నాగేశ్వరరావు పాల్గొన్నారు.





## పట్టుదలతోనే ఉత్తమ ఫలితాలు



కారేపలి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :

తల్లిదండ్రులు తమ పిల్లల మీద పెట్టుకున్న ఆశలను వమ్ము చెయకుండా నిరంతరం శ్రమించి ఉన్నత స్దానం పొందాలని పరస ట్రస్ట్ చైర్మన్ పరస పట్టాభి రామారావు సోమవారం పేర్కొన్నారు. కారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 తరగతి విద్యార్థులకు పరీక్షల దృష్ట్యా సుమారు 40రోజులకు సరిపడా స్నాక్స్‌ను పరప పట్టాభి రామారావు, 10వ తరగతి పూర్వ విద్యార్థులు 89690 కలిసి రూ. 20వేలు ఖరీదు గల స్నాక్స్‌ను ఎస్సై రామారావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుటేనే 10వ తరగతి విద్యార్థుఉలు ఉత్తమ ఫలితాలను సాధించగలరన్నారు. ఈ పరీక్షల సమయంలో విద్యార్థులకు స్నాక్స్ అందజేసిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ వారు విద్యార్థులకు చేస్తున్న సహాయ సహకారాలను ఎప్పటికీ మరువలేమన్నారు. అనంతరం పాఠశాల హెడ్ మాస్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ.... పాఠశాలకు నిరంతరం సేవలందిస్తున్న పరస ట్రస్ట్ చైర్మన్ పట్టాబి రామారావుకి కృతజ్ఞతలు తెలుపుతూ వారి సహాయ సహాకారాలు ఎప్పటికీ మరువలేమన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నజీర్, కృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## మాణిక్యారంలో సమ్మక్క-సారమ్మల జాతర ఏర్పాట్లు



కారేపల్లి,ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :

మండల పరిధిలోని ఎర్రబోడు గ్రామ పంచాయితీ పరిధిలో గల మాణిక్యారం కోయగుంపు నందు ఈ నెల 14 నుండి 16వ తేదీ వరకు శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర నిర్వహిస్తున్నట్లు నిర్వహణ కమిటీ కరపటి సీతారాములు, మాజీ సొసైటీ చైర్మన్ ఈసాల నాగేశ్వరరావు, గిరిజన కుల పెద్దలు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఎంతో ప్రాముఖ్యత గల ఇలవెల్పు సమ్మక్క-సారలమ్మ జాతరను ఈ నెల 14 నుంచి 16వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 14న వనం తీసుకురావడం, సారలమ్మ తల్లిని గద్దెల పైకి తీసుకురావడం, 15న గురువారం సమ్మక్క తల్లిని గద్దెలు తీసురావడం, 16న గద్దెపై కొలువున్న సమ్మక్క6 సారలమ్మలకు బోనాలు మొక్కులు సమర్పిస్తున్నట్లు అనంతరం అమ్మవార్లు తిరిగి వన ప్రవేశం చేస్తారని తెలిపారు. ఈ జాతరలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వనదేవతలైన శ్రీ సమ్మక్క- సారలమ్మల దీవెనలు పొందాలని వారు భక్తులను కోరారు.

## మాదిగహక్కుల దండోర వరంగల్ జిల్లా అధ్యక్షునిగా గనిపాక ప్రదీప్

ఎడ్యుకేషన్ కేయు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :

మాదిగహక్కుల దండోర వరంగల్ జిల్లా అధ్యక్షునిగా గనిపాక ప్రదీప్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు కొంగరి శంకర్ మాదిగ నియమించారు. ఆదివారం సుబేదారి యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోజరిగిన మాదిగ హక్కుల దండోర (ఎంహెచ్‌డి) సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు కొంగరి శంకర్ మాదిగ గనిపాక ప్రదీప్ మాదిగను వరంగల్ జిల్లా అధ్యక్షునిగా నియమిస్తు నియామక పత్రం అందచేశారు.

# సత్తుపల్లి నుండి హైదరాబాదుకు ఆర్టీసీ నాన్ ఏసీ స్లీపర్ బస్సులు




సత్తుపల్లి, ఫిబ్రవరి 12, (ప్రభాతవార్త): ప్రయాణికుల సౌకర్యార్థం సత్తుపల్లి ఆర్టీసీ డిపో నుండి హైదరాబాదుకు ప్రత్యేకంగా లహరీ నాన్ ఏసీ స్లీపర్ బస్సులను తొలిసారిగా సోమవారం నుండి బస్సులు ప్రారంభించడం జరిగింది. సత్తుపల్లి ఆర్టీసీ డిపోకు ప్రయాణికుల సౌకర్యార్థం 2 లహరీ నాన్ ఏసీ స్లీపర్ బస్సులు కేటాయించడం జరిగింది. ఈ బస్సులను సత్తుపల్లి డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో తహసీల్దార్ కె.యోగేశ్వరరావు జెండా ఊపి ప్రారంభించారు.ప్రస్తుతం ప్రయాణికులు ఈ బస్సులలో ప్రయాణించడానికి ఆసక్తి చూపుతున్నారని, ఇప్పటి వరకు ప్రైవేటు సర్వీస్‌లే ఆంధ్రా ప్రాంతం నుండి ఈ ప్రాంతం వైపుగా హైదరాబాదుకు వెళ్తున్నాయని, ప్రయాణికుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఆర్టీసీ లహరీ నాన్ ఏసీ స్లీపర్ బస్సులను సత్తుపల్లికి తొలిసారిగా సంస్థ కేటాయించడం జరిగిందని, ఈ బస్సులు సత్తుపల్లి డిపోకు కేటాయించడం ఈ ప్రాంత వాసులు సంతోషించదగిన విషయమని, హైదరాబాదు సుదీర ప్రాంతం వెళ్లే ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కోరారు. ఈ బస్సులు సోమవారం రాత్రి 11 గంటల నుండి ప్రయాణికులకు సత్తుపల్లి నుండి బిహెచ్ఈఎల్‌కు స్లీపర్ నాన్ ఏసి లహరి బస్సులు ప్రయాణికులకు అందుబాటులో ఉంచుతున్నట్లు డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మీ తెలిపారు. ఈ బస్సులలో 33 సీట్లు, 15 బెర్తులు ఉన్నాయని సత్తుపల్లి నుండి లహరీ బస్సుల్లో వైఫై కనెక్షన్‌తో పాటు బెర్త్ సౌకర్యం, చార్జెర్ పిన్‌సౌకర్యం, వాటర్ బాటిల్స్ సౌకర్యాలు కూడా ఉన్నాయని తెలిపారు. ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిఎం రాజ్యలక్ష్మీ కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నరేష్, అసిస్టెంట్ మేనేజర్ పి. విజయశ్రీ, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ సిలువేరి సాహితి, డిపో ఏడిసిలు, సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# . అఖిలపక్షం ఆధ్వర్యంలో సుత్తపల్లిలో ర్యాలీ



సత్తుపల్లి, ఫిబ్రవరి 12, (ప్రభాతవార్త): కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికుల సమస్యలపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16న దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక గ్రామీణ బంధ్‌ను జయప్రదం చేయాలని సత్తుపల్లిలో సోమవారం అఖిల పక్షం సంఘాల నాయకుల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం పట్టణంలోని ఐఎఫ్‌టియు కార్యాలయంలో నియోజకవర్గస్థాయిలో అఖిలపక్ష కార్మిక సంఘం నాయకులు పాల్గొన్న సదస్సులో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ, సిఐటియు జిల్లా నాయకులు సర్వేశ్వరరావు, ఐఎఫ్‌టియు నాయకులు శరత్, అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిధులుగా ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రావి శివ రామకృష్ణ, సిఐటియు, ఐఎఫ్‌టియు, టిఎన్‌టియుసి జిల్లానాయకులు విఠల్, వెంకన్న, రామారావులు పాల్గొని మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం పోరాడే ట్రేడ్ యూనియన్‌లు ఇచ్చిన బంధ్ పిలుపుకు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. పారిశ్రామిక బంధాలు, ప్రమాదాల పరిహారాల చట్టం, కనీస వేతనాల చట్టం, గ్రాడ్యుటీ, బోనస్, ఈఎస్ఐ, పిఎఫ్, బిడి కార్మికుల చట్టం, భవన నిర్మాణ కార్మికుల చట్టం, గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టంలాంటి అనేక కార్మిక చట్టాలను కార్మిక సంఘాల పోరాటాల ఫలితమేనని వారు గుర్తు చేశారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారం చేపట్టాక విదేశీ పెట్టుబడుదారులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్‌లను ప్రవేశ పెట్టి కార్మికుల హక్కులను పాలకులు హరింప చేస్తున్నారని వారు ఆరోపించారు. విమానయానం, రైల్వే, బిఎస్ఎన్ఎల్, ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఇన్సూరెన్స్ రంగం, బొగ్గు, ఉప్పు వంటి పరిశ్రమలను ఆధాని, అంబానీలకు అనుకూలంగా నిర్ణయాలు చేసి ప్రైవేటు పరం చేయడానికి సిద్ధమవుతుందని మోడీ ప్రభుత్వంపై ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు తడికమళ్ల యోబు, ఏఐటియుసి సింగరేణి వర్కర్స్ నాయకులు సముద్రాల సుధాకర్, నర్సింహారావు, పిల్లి భాస్కర్, ఎస్‌కె. సత్తార్, బసవయ్య, టి. రామారావు, కె. శ్రీనివాసరావు, ఐఎఫ్‌టియు టిఎన్‌టియుసి, సిఐటియు నాయకులు వెంకటేశ్వరావు, సత్యనారాయణ, రమేష్, భాస్కర్, నాగేంద్ర, జమాలుద్దీన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి




పెనుబల్లి, ఫిబ్రవరి 12, (ప్రభాతవార్త): కేంద్ర బిజెపి కార్పోరేట్ విధానాలను ధిక్కరిస్తూ కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఈ నెల 16వ తేదీన జరగనున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్‌రావు పిలుపునిచ్చారు. సోమవారం వియం. బంజర్ సెంటర్ నందు భవన నిర్మాణ కార్మికులు జనరల్ బాడీ సమావేశం భవన నిర్మాణ రంగం సంఘం నాయకులు అంబోజు శ్రీనివాసరావు, దొంతు మాధవ అధ్యక్షతన జరిగిన సమావేశంలో చలమాల మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తైనా కార్మిక సమస్యల పరిష్కారంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. సార్వత్రిక సమ్మెలో నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని, భవన నిర్మాణ కార్మికులకు ఇళ్లు, ఇళ్ళ స్థలాలు కేటాయించాలని, పెండింగ్‌లో ఉన్న వెల్ఫేర్ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని, భవన నిర్మాణ కార్మికులకి 50 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని, ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి మోటార్ సైకిళ్ళు ఇవ్వాలని ఆయన డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటి సభ్యులు గాయం తిరుపతిరావు, సిఐటియు నాయకులు చీపి వెంకటేశ్వరరావు, వాడపల్లి వెంకటకృష్ణ, భూలక్ష్మి, విమల, రాణి, ఎస్కే సైదులు, రవి, శివ, కృష్ణ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయండి



కల్లూరు, ఫిబ్రవరి 12, (ప్రభాతవార్త): ఈ నెల 16వ తేదీన గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం మండల పరిధిలోని గ్రామాల్లోని పాఠశాలల్లో మధ్యాహ్న భోజన చేస్తున్న వంట, ఏజెన్సీల కార్మికులకు కరపత్రాలతో ఏఐటియూజి జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు ప్రచారం నిర్వహించారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులకు రూ. 26 వేలు వేతనం ఇవ్వాలని, ప్రతి విద్యార్థికి మెనూ ఛార్జి రూ. 30లు ఇవ్వాలని కోడిగుడ్లు, ఉప్పు, పప్పు, సరుకులు అన్ని ప్రభుత్వమే సరఫరా చేయాలని ఆరోగ్య భీమా, ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని, ప్రతి నెలా 5వ తేదీ లోపు బిల్లులు, వేతనాలు చెల్లించాలని తదితర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సమ్మె నోటీసు, కరపత్రాలను అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సత్యవతి, విజయలక్ష్మి, మాలతి, చిట్టెమ్మ, మారెమ్మ, పద్మ, రామకుమారి, రమాదేవి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



తల్లాడ, ఫిబ్రవరి 12, (ప్రభాతవార్త): తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ క్యాలెండర్, డైరీను ఆ సంఘం నేతలు దొడ్డా పుల్లయ్య, టి. సునీల్‌రెడ్డి తహశీల్దార్ వి. రవికుమార్‌తో కలిసి ఆవిష్కరించిన అనంతరం రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంఘం చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్లు యం. భాస్కర్, శ్రీనివాసాచారి, ఎస్ఐ తిరుపతిరావు, సీనియర్ అసిస్టెంట్ సుజాత తదితరులు పాల్గొన్నారు.




## చలో నల్గొండకు తరలి రండి : సండ్ర



సత్తుపల్లి, ఫిబ్రవరి 12, (ప్రభాతవార్త): కృష్ణానది జలాలపై తెలంగాణ హక్కులను కాపాడుకోవడం కోసం బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మంగళవారం నల్గొండలోన నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు సత్తుపల్లి నియోజకవర్గం నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పిలుపునిచ్చారు. సత్తుపల్లిలో సండ్ర క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో సోమవారం సమీక్షా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణానది జలాలు మన తెలంగాణకు రావాల్సిన నీటిని కాపాడుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న వైఖరిని వ్యతిరేకిస్తూ నల్గొండలో ఏర్పాటు చేస్తున్న ఈ సభకు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. నల్గొండ తరలి వెళ్లడానికి మంగళవారం 10 గంటలకు నియోజకవర్గం నుండి బస్సులు, కారులలో తల్లాడ నుండి ప్రారంభించనున్నట్లు సండ్ర ముఖ్య నాయకులకు సూచించారు ఈ సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ కూసంపూడి మహేష్, మాజీ గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, ఆ పార్టీ మండల అధ్యక్షుడు యాగంటి శ్రీనివాసరావు, పట్టణ అ ధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫీ, మల్లూరు అంకం రాజు, బీఆర్ఎస్ నాయకులు ఎస్. హరికృష్ణారెడ్డి, తుమ్మూరు దామోదర్‌రెడ్డి,కాలినేని వెంకటేశ్వర్‌రావు హాజరైన వారిలో ఉన్నారు.

## జేవీఆర్‌లో బ్యూటిషియన్ కోర్సు

సత్తుపల్లి, ఫిబ్రవరి 12, (ప్రభాతవార్త): సత్తుపల్లి జలగం వెంగళరావు కళాశాలలో మహిళల కోసం బ్యూటిషియన్ కోర్సును ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. కె. విజయ్ కుమార్ తెలిపారు. ఈ కోర్సును మహిళా సాధికారిత విభాగం ఆధ్వర్యంలో బ్యూటిషియన్ కోర్సును మణుగూరు గిరిజన సంక్షేమ బాలుర రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ స్వప్న కుమారి సోమవారం కోర్సును ప్రారంభించడం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ బాలికలు ఎవరు దయాదాక్షణ్యాల పై ఆధారపడకుండా వారి కాళ్ళ మీద వారు నిలబడటానికి ఇలాంటి కోర్సులు స్వయం ఉపాధికి దోహదపడతాయని స్వప్న కుమారి అన్నారు. ఈ కోర్సు విద్యార్థినులకు భవిష్యత్‌లో స్వశక్తిపై జీవించడానికి వారికి ఎంతో ఉపయోగపడుతుందని కళాశాల ప్రిన్సిపల్ విజయ కుమారి అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారిత విభాగం అధ్యక్షురాలు కె. సుభాషిణి, కోర్సు ట్రైనర్ రెహమాన్‌బీ, ఐక్యూ ఏసి కో ఆర్డినేటర్ రామచంద్రరావు, అకడమిక్ కో ఆర్డినేటర్ ఎం. రాంబాబు, కె. రాజ్యలక్ష్మీ, విజయలక్ష్మీ, ప్రభావతి, వీరారెడ్డి, బంగారి చెన్నారావు, సారంగపాణి, శ్రీనివాసరావు, రాజ్ కుమార్, శ్రీ శాంత్, అంజి, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## అన్నప్రాశన వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర

కల్లూరు, ఫిబ్రవరి 12, (ప్రభాతవార్త): మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ గ్రామానికి చెందిన కాంపాటి జయరాజు, సీతమ్మ దంపతుల మనుమడు శ్రీహాన్ అన్నప్రాశన వేడుకకు సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, మాజీ సొసైటి ఛైర్మన్ పెద్దబోయిన మల్లేశ్వరరావు, మాజీ సర్పంచ్ తడికమళ్ళ నాగేంద్ర, సామేలు, బుర్రి నరసింహారావు, గొల్లమందల రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండపల్లిలో నగర సంకీర్తన

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** భక్తరామదాసు జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని సోమవారం ఉదయం నేలకొండపల్లి గ్రామం నందు భక్తరామదాస





విధ్వత్ కళాపీఠం ఆధ్వర్యంలో భక్తులు, కళాకారులు, సంగీత అభిమానులు భక్తరామదాసు రచించిన కీర్తనలను గానం చేస్తూ ఘనంగా నగర సంకీర్తన నిర్వహించారు. స్థానిక భక్తరామదాస ధ్యాన మందిరం నుంచి ప్రారంభమైన నగర సంకీర్తన గ్రామ వీధులలో ప్రదర్శనగా తిరుగుతూ భక్తరామదాసు కీర్తనలు ఆలపిస్తూ, జైశ్రీరామ్ అంటూ నినాధాలు చేసారు. ఈ నగర సంకీర్తనలో భక్తరామదాసు వేషధారణతో స్థానిక గ్రామ పంచాయతీ శానిటరీ ఉద్యోగి పగిడికత్తుల శ్రీను, సర్వస్వతి విద్యాలయం చిన్నారులు శ్రీసీతారామ, లక్ష్మణ, హనుమంతుడు, భక్తరామదాసు, ఇతర దేవతల వేషధారణతో పాల్గొని చూపరులను బాగా ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటకశాఖ అధికారి సుమన్‌చక్రవర్తి, నేలకొండపల్లి-1 ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య, నేలకొండపల్లి-2 ఎంపిటిసి మెంబర్ దోసపాటి కల్పన, భక్తరామదాస విధ్వత్ కళాపీఠం అధ్యక్షుడు సాధు రాధాకృష్ణమూర్తి, సభ ్యలు పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, నంచర్ల దేవిప్రసాదు, మన్నె కోటేశ్వరరావు, వాసం లక్ష్మయ్య, పురాణం దివాకరశర్మ, భక్తరామదాస ధ్యాన మందిరం అర్చకులు సౌమిత్రిరమేష్, స్థానిక గ్రామ మాజీ సర్పంచ్‌లు వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, గ్రామ పెద్దలు సామాల కోటేశ్వరరావు, జెర్రిపోతుల అంజనీ, కళాకారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అందరినీ అలరించిన భక్తరామదాసు నవరత్న కీర్తనల గోష్టిగానం

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** భక్తరామదాసు జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని సోమవారం నేలకొండపల్లి లోని భక్తరామదాస ధ్యాన మందిరం నందు పలువురు సంగీత కళాకారుల బృందం ఆలపించిన భక్తరామదాసు నవరత్న కీర్తనల గోష్టిగానం అందరిని అలరించింది. 'పాహి రామప్రభో', పాహిభద్రాద్రి', 'అదిగో భద్రాద్రి, ఇదిగో గౌతమీ చూడండి', 'శ్రీరామ నామమే జిహ్వాకు స్థిరమైనది', 'పలుకే బంగారమాయేనా, కోదండపాణి', 'శ్రీరాముల దివ్యనామ స్మరణ సేయుచున్న చాలు', రామజ్యోగి మందు కొనరే ఓ జనులార', 'హరిరామ రామన్నరమర జూడకు', 'తారక మంత్రము కోరిన దొరికెను ధన్యుడనైతిని ఓరన్నా' 'తక్కువేమి మనకు రాముండొక్కడుండు వరకు'



అంటూ భక్తరామదాసు కీర్తనలను కళాకారుల బృందం భక్తపారవశ్యంతో ఆలపించడంతో సంగీత అభిమానులు, భక్తులు, ప్రేక్షకులు మంత్రముగ్దులైనారు. ప్రముఖ వ్యాఖ్యాత, గాయకులు ఉమ్మడి లక్ష్మణాచార్యుల ఆధ్వర్యంలో జరిగిన నవరత్న కీర్తనల గోష్టిగానంలో వరంగల్ విద్యారణ్య ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలకు చెందిన ఎస్.భాస్కర్ బృందం, శ్రీరాధిక మ్యూజిక్, డ్యాన్స్ అకాడమికి చెందిన రాజేశ్వరీ బృందం, మహతి వీణా విద్యాలయం మైతిలీ శశిశ్రీ బృందం, ఖమ్మం కౌటూరి గాయత్రి బృందం, స్థానిక సంగీత కళాకారులు లలితమ్మ బృందం భక్తరామదాసు కీర్తనలను అత్యంత మధురంగా ఆలపించారు. ఈ కీర్తనలకు సహకార వాయిద్య బృందంగా వయోలిన్ విద్వాంసులు చావలి శ్రీనివాస్, పి.చిన్నికృష్ణ, మృదంగా విధ్వాంసులు ఏడిద బీంశంకర్, సుధాకర్‌లు సహకరించారు.

## కేంద్ర ప్రభుత్వ పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలి

**కామేపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం దీన్ దయాల్ అంత్యోదయ యోజన నేషనల్ రూరల్ లైవ్లీ హుడ్ మిషన్ అనే పథకాన్ని మహిళల కోసం రూపొందించారని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీను యాదవ్ సోమవారం తెలిపారు. డ్వాక్రా గ్రూపులో ఉన్న మహిళలు 3శాతం వడ్డీతో రుణం పొందడానికి వెబ్సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తులను మండల అధికారి, ఏపిఎం, గ్రామ దీపికలకు ఆధార్, బ్యాంక్ అకౌంట్, ఉపాధి హామీ బుక్ ఇచ్చి అప్డేట్ చేయించుకోవాలని ఆయన కోరారు.



## సీడీపీవోకు సమ్మె నోటీస్ ఇచ్చిన అంగన్వాడీలు

**కామేపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** కామేపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ నారపరాజు దయామణికి తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయు) ఆధ్వర్యంలో సోమవారం సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ నెల 16న దేశవ్యాప్తంగా జరిగే కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌లో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొంటారని తెలియజేస్తూ ముందస్తుగా సమ్మె నోటీస్ ఇచ్చారు. ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచి ప్రభుత్వం బలోపేతం చేయాలని, 45వ ఐఎల్‌సి సిఫారసుల ప్రకారం అంగన్వాడీ ఉద్యోగులను కార్మికులుగా గుర్తించాలని కోరారు. సమ్మె నోటీసు ఇచ్చిన వారిలో యూనియన్ నేతలు దుగ్గి పాపారాణి, ఆదిలక్ష్మీ తదితరులు ఉన్నారు.

## కలిసి మెలిసి ఫెలోషిప్ అభివృద్ధికి కృషి చేయాలి



**కామేపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** కింగ్స్ పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశం సూర్యాతండా షాలేము ప్రార్ధనా మందిరంలో సిస్టర్ జాయ్ లూసీ చర్చిలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫెలోషిప్ అధ్యక్షుడు పాస్టర్ అంతోటి జగన్ ఫెలోషిప్ పాస్టర్స్ అందరూ సహోదరుల వలే కలిసి మెలిసి ఒకరికొకరు ప్రార్ధన సహాయ సహకారాలు అందించుకోవాలని తద్వారా ఫెలోషిప్ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మీటింగ్‌కు వచ్చిన పాస్టర్స్ అందరికీ ఫెలోషిప్ ఐడి కార్డులను బహుకరించారు. పాస్టర్ లాజరస్ నాయక్ వాక్య పరిచర్య చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అంతోటి జగన్, కమిటీ సభ్యులు సెక్రటరీ ప్రభుదాసు, ట్రెజరర్ ఆనంద్‌బాబు, సలహాదారుడు సామ్సన్ ఎలీషా, తిమోతి, హానోకు, ఫెలోషిప్‌లోని పాస్టర్స్ అందరూ పాల్గొని దేవుని మహిమ పరిచారు. అనంతరం జాయ్ లూసీ సిస్టర్ ఆత్మీయ విందును ఏర్పాటు చేశారు.




## గ్రామీణ భారత్ సుభిక్షంగా ఉండాలన్నదే పిఎం మోడి ఆశయం



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** గ్రామీణ భారత్ సుభిక్షంగా ఉండాలన్నదే ప్రధాన మంత్రి నరేంద్రమోడి బిజెపి ప్రభుత్వం ఆశయం అని బిజెపి కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్ వెల్లడించారు. బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సోమవారం కొత్తకొత్తూరు గ్రామ నందు గ్రామ పరిక్రమ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో చావా కిరణ్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిద సంక్షేమ, అభివృద్ధి పథకాల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ఎంతో బలోపేతం అవుతున్నదని ఆయన చెప్పారు. బిజెపి కిసాన్‌మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపి రాజ్‌కుమార్ చాహర్ ఆధేశాల మేరకు రైతుల ఆకాంక్షలను తెలుసుకునేందుకు ఈ గ్రామ పరిక్రమ యాత్ర నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతకు ముందు గోవులకు, ట్రాక్టర్ యంత్రంకు ఆయన పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కాసాని సీతారాములు, మండల కిసాన్‌మోర్చా అధ్యక్షుడు మన్నె రాధాకృష్ణ, బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు పాగర్తి సుధాకర్, సూరేపల్లి జ్ఞానరత్నం, మండల మైనార్టీ మోర్చా అధ్యక్షుడు సయ్యద్ మోహినుద్దీన్, మండల బిజెపి నాయకులు గురిజాల వీరబాబు, కందరబోయిన గోపి, బాజా రామకృష్ణ, కందికొండ రమణ, రామకృష్ణ, చారి, వీరునాయక్ పాల్గొన్నారు.

## 16న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి



**కామేపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** సిఐటియు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం సంయుక్త మండల కమిటీ ఆధ్వర్యంలో కామేపల్లి మండలంలో వివిధ గ్రామాలలో సోమవారం విస్తృతంగా పర్యటించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ నెల 16న దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. కేంద్రంలో బిజెపి కార్పొరేట్, మతతత్వ విధానాలను మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటం నిర్వహించాలని పిలుపునిచ్చారు. రైతులు, కార్మికులు, కర్షకుల సమస్యల పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరులను ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్ల సంఘం మండల అధ్యక్షులు నరాటి నాగేశ్వరరావు, సిఐటియు మండల నాయకులు ఉప్పరి సూర్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బాదావత్ శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా నాయకులు కృష్ణ పాల్గొన్నారు.

## భక్తమార్కండేయ స్వామి జయంతి వేడుకలు

**కాజీపేట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** సోమిడి భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో భక్త మార్కండేయ స్వామి జయంతి వేడకలను అధ్యక్షుడు గుర్రపు కోటేశ్వర్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పాలాభిషేకం చేసి స్వామివారికి పూజా కార్యక్రమాలు చేశారు. పండ్లు పంపిణీ చేశారు. చుంచు చంద్రయ్య, బోయిని కుమార్, సుంచు శ్రీహరి, జక్కుల మల్లేశ్, గుర్రపు చంద్రశేఖర్, దేవులపల్లి సదానందం, పాషకాంతి సత్తయ్య, గుర్రపు నాగరాజు, అడిగొప్పుల రాజు, కోడం యాకయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్‌ఫెడ్‌పై నేడు హైకోర్టులో విచారణ

**ఉత్తుత్తి ఫ్రూట్‌తో రూ.32కోట్లు తిన్నారంటూ రిట్‌పిటిషన్**

**32వేల టన్నుల ఎఫ్‌ఎఫ్‌బి ఎక్కడినుంచి వచ్చిందంటూ ప్రశ్న**

**అశ్వారావుపేట ఆయిల్‌పాంజోన్ రైతుసంఘ సంచలనం**

**సిద్ధిపేట టెండర్‌పై హైకోర్టులో ఆయిల్‌ఫెడ్ విజయం**



**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

కేవలం రెండెకరాల చిల్లర భూవిస్తీర్ణంలో 22 మాసాల వ్యవధిలో ఏకంగా 32వేల టన్నుల ముడి పామాయిల్ సరఫరా చేసిన కేసులో ఈరోజు రాష్ట్ర హైకోర్టులో విచారణ జరుగనున్నది. అసలు ఫ్రూట్ లేకుండానే ఉన్నట్లు చూపించి ఏకంగా 32వేల టన్నుల ఎఫ్ఎఫ్‌బి కి రూ.32 కోట్ల బిల్లులు కాజేశారంటూ తెలంగాణా ఆయిల్‌ఫెడ్ అశ్వారావుపేట జోన్ ఆయిల్‌పాం గ్రోయర్స్ సొసైటీ అధ్యక్షులు తుంబూరు. ఉమామహేశ్వరరెడ్డి., తెలంగాణా హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేయడం, దీన్ని గౌరవ న్యాయసా ్ధనం రిట్‌పిటిషన్ నెంబర్: 1060/2024 ద్వారా విచారణకు సీ ్వకరించి ప్రతివాదుల కౌంటర్‌కి ఆదేశించిన విషయాన్ని ఇంతకుముందే చెప్పాం. దీనికి సంబంధించి పిటిషనర్ కోర్టుముందుంచిన అభియోగాలను మరొక్కసారి సింహావలోకనం చేసుకుందాం.

**ఇన్నవేల టన్నుల ఎఫ్‌ఎఫ్‌బి ఎలా వచ్చిపడింది :**

మహేశ్వరరెడ్డి అఫిడవిట్‌లోని ముఖ్య అంశాలిలా ఉన్నాయి. తెలంగాణా ఆయిల్‌పాం చట్టంలోని సెక్షన్11ఆఫ్‌ది ఎక్ట్-3ఆఫ్ 1993 సబ్‌సెక్షన్(2) ప్రకారం చాలా స్పష్టంగా పామాయిల్ ఫ్యాక్టరీ పరిధిలోని నిర్ణీత ప్రాంతాన్ని అధికారికంగా కేటాయిస్తారు. కానీ ఇందుకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ లోని ఏలూరు కి చెందిన ఒక మహిళకు పై చట్టానికి విరుద్ధంగా ఎఫ్‌టి-001.,ఎఫ్-4104 నెంబర్లతో రెండు ఫ్రూట్‌కోడ్స్ తెలంగాణా భూభాగంలో టిఎస్ ఆయిల్‌ఫెడ్ కేటాయించింది. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలంలో రెండెకరాల ముఫ్ఫయిసెంట్లుపామాయిల్ గార్డెన్ చూపించారు. మా సంఘం లోతుగా విచారణ జరిపితే అసలు ఈ మహిళకు ఆచుట్టుపక్కల ఎక్కడా సెంటు సాగు భూమి లేదు. అయినా ఈ ఫ్రూట్‌కోడ్‌ల మీద "జనవరి-2020 నుంచి అక్టోబర్-2021" మధ్యన అంటే 20 నెల్ల వ్యవధిలో ఏకంగా 32వేల మెట్రిక్‌టన్నుల ఫ్రెష్‌ఫ్రూట్‌బంచెస్ ని ఫ్యాక్టరీలకు సరఫరా చేసినట్లు చూపించారు. ఇందుకుగాను రూ.32కోట్ల బిల్లుల చెల్లింపులు జరుగగా, ఈ పేమెంట్‌లో అత్యధికంగా రూ.2.5కోట్లు కేవలం ట్రాన్స్‌పోర్ట్ కే కేటాయించారు. నిజానికి ఇంత ఫ్రూట్ రావాలంటే 29వేల ఎకరాల సాగు భూమి ఉంటేనే సాధ్యపడుతుంది. కానీ ఆ ఎఫ్‌కోడ్స్ మీద ఫెడరేషన్ చూపించించి 2ఎకరాల30 సెంట్లు మాత్రమే. ఇందులో పెద్ద కుంభకోణం జరిగిందని మా సంఘం అనుమానించి పలుమార్లు ధర్నాలు చేయడంతోపాటుగా 30.12.2021 తేదీన ఈ రిట్‌లోని మొదటి ప్రతివాది రాష్ట్రవ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శికి విచారణ కోరుతూ రిప్రజెంటేషన్ ఇచ్చాం. 3 వ ప్రతివాది అయిన తెలంగాణా ఆయిల్‌ఫెడ్ ఎండి ని ఇందుకు బాధ్యుల్ని చేసి విచారించాలని తాము అందులో కోరాము. ఇదంతా "కల్పిత ఫ్రూట్(ఫిక్షియస ఫ్రూట్)".,"లేని ఫ్రూట (నాన్‌ఎక్జిస్టెంట్‌ఫ్రూట్), అనే భావనతో 18.10.2023 న డిఆర్‌ఓ కి తాము సమాచారహక్కు చట్టంకింద దరఖాస్తు చేశాం. 27.10.2023 తేదీన దానికి జవాబు వచ్చింది. ఆర్‌ఓసి నెంబర్: 0840/64/జికెఎం/2022-తేది:22.03.2022 ప్రకారం ఐదుగురు సభ్యుల ఆడిట్ బృందాన్ని విచారణకు నియమించినట్లు, వాళ్ళు సమగ్ర విచారణ జరిపి తమ నివేదికను ప్రభుత్వానికి సమర్పించినట్లు ఆ జవాబులో అధికారులు వెల్లడించారు. అయినా ఏవిధమైన చర్యలు లేనందున గత్యంతరం లేని పరిస్థితుల్లో మేము ఈరోజున న్యాయ స్థానాన్ని ఆశ్రయించాము. ఇది రైతులందరి ప్రయోజనాలను, ప్రతిఫలాలను దెబ్బకొట్టే భారీ కుంభకోణం, దీనిపై "సిఐడి" విచారణతో బాటుగా, "ఆర్-3" ఎండి ఆయిల్‌ఫెడ్ వారికి సంబంధించిన 01.11.2019 నుంచి 30.10.2021 మధ్య కాలపు రికార్డులన్నీ స్వాధీన పరచుకుని "ఫోరెన్సిక్ ఆడిట్" జరిపించేలా ఆదేశించాలని విజ్ఞప్తి. ఇదీ స్థూలంగా ఈ రిట్‌పిటిషన్‌లో పిటిషనర్ చేసిన వాదన. దీనిపై విచారణకు ఈరోజు గౌరవ హైకోర్టు లిస్ట్ చేసింది. పై ఆరోపణలపై ఆయిల్‌ఫెడ్ సమ గ్ర వివరణ (కౌంటర్ అఫిడవిట్) ఇచ్చే అవకాశాలున్నాయి. వారేం చెబుతారో చూ ద్దాం. పక్క రాష్ట్రం నుంచి ఫ్రూట్ తెచ్చామం టా రా ? ఆయిల్‌ఫెడ్ ఏరియాలోదేనంటారా ? లేదా రెండెకరాల చిల్లర భూమిలో 22 మాసాల్లో 32 వేల టన్నుల ఉత్పత్తి ఎందుకు సాధ్యం కాదో నిరూపిస్తారా? ఈ ప్రశ్నలకు జవాబులు రావాల్సి ఉన్నది.

**సిద్దిపేట ఫ్యాక్టరీ వివాదంలో ఆయిల్‌ఫెడ్ విజయం :**

సిద్దిపేట పామాయిల్ ఫ్యాక్టరీ టెండర్‌పై గత కొద్దిరోజులుగా నలుగుతున్న వివాదంపై ప్రస్తుతానికి తెరపడింది. ఈ విషయంలో హైకోర్టులో ఆయిల్‌ఫెడ్ ఘనవిజయం సాధించింది. రిట్‌పిటిషన్ నెంబర్: 33168/2023 ప్రకారం ఎల్-1 గా టెండర్‌లో నిలిచిన ఒక కంపెనీ సమాఖ్యమీద రిట్‌పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఓ ప్రమాణికం లేకుండా టెక్నికల్ ఎవాల్యూషన్ చేసి అడిషినల్ స్కోర్ ఇచ్చి, తక్కువ ధరకు కోట్ చేసిన తమకు అన్యాయం చేస్తున్నారని ఆ కంపెనీ కోర్టుని ఆశ్రయించింది. కాగా ఈ విషయంలో తెలంగాణా ఆయిల్‌ఫెడ్ వైపే సింగిల్‌బెంచ్ న్యాయమూర్తి మొగ్గు చూపారు. ఏదేని ఇలాంటి టెండర్ల విషయాల్లో సంబంధిత యజమానికి పూర్తి స్వేచ్ఛ ఉంటుందని తీర్మానించారు. సుదీర్ఘ వాదనల అనంతరం మొత్తం 49పేజీల తీర్పు ప్రతిలో "ఫెడరేషన్‌కి ఈ విషయంలో దురుద్దేశ్యం లేదని, న్యాయంగా..బాధ్యతాయుతంగా..టెండర్‌డాక్యువెంట్‌కి అనుగుణంగా.,ప్రక్రియ సాగిందని పేర్కొంటూ రిట్ డిస్మిస్ చేయడం గమనార్హం. బాధిత కంపెనీ తదుపరి తీసుకోబోయే చర్యలు ఏమిటో తెలియరాలేదు.

## అడవి జంతువుల వేటకు విద్యుత్ తీగెలను అమరిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

**- జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**

**కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 12 - ప్రభాతవార్త:**

జిల్లాలో అడవి జంతువులను వేటాడటానికి ఎవరైనా వ్యక్తులు విద్యుత్ తీగెలు అమర్చినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. అడవి జంతువులను వేటాడే వేటగాళ్లు కరెంట్ తీగెలను ఏర్పాటు చేయడం వల్ల పంట పొలాలకు పనులకు వెళ్లే రైతులు, జంతువులు విద్యుత్ షాక్‌కు గురై ప్రాణాలను కోల్పోవడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో గతంలో కూడా ఇలాంటి ఘటనలు సంభవించి అమాయకులు ప్రాణాలను కోల్పోవడం జరిగిందని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ జంతువులను వేటాడటం కోసం కరెంట్ తీగెలను ఏర్పాటు చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంద్దని హెచ్చరించారు. భూపాలపల్లి జిల్లాలో కూంబింగ్ ఆపరేషన్‌లో భాగంగా విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ ఆఫీసర్ అడవిలో అక్రమంగా ఏర్పాటు చేసిన కరెంట్ తీగెలకు తగిలి ప్రాణాలను కోల్పోవడం బాధాకరమని అన్నారు. ఈ సందర్భంగా తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఎవరైనా వ్యక్తులు ఈ విధంగా అక్రమంగా కరెంట్ తీగెలను ఏర్పాటు చేసినట్లు తెలిస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు.





## ప్రీ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**కొత్తగూడెం లీగల్, ఫిబ్రవరి 12 - ప్రభాతవార్త:**

జిల్లా కోర్టులో ఈ నెల 17వ తేదీన శనివారం ప్రీ లోక్ అదాలత్‌ను నిర్వహించడం జరుగుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి అన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ వారీగా పెండింగ్‌లో ఉన్న రాజీపడదగిన క్రిమినల్ కేసులు ఈ పెట్టి చలాన్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, సివిల్, మనోవర్తి, మోటార్ చలాన్, ప్రమాద కేసులు, బ్యాంకు, టెలిఫోన్ కేసులను పరిష్కరించుకునేందుకు కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికారసంస్థ కార్యదర్శి భానుమతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## సబ్‌స్టేషన్‌ను సందర్శించిన డైరెక్టర్

**కొత్తగూడెం, ఫిబ్రవరి 12 - ప్రభాతవార్త:**



సింగరేణి డైరెక్టర్ (ఈఅండ్ఎం) సత్యనారాయణ 132 కేవీ సబ్ స్టేషన్‌ను సందర్శించారు. కొత్తగా నిర్మించిన సోలార్ 10.5 మెగావాట్స్ 33 కేవీ సబ్ స్టేషన్ ఇన్స్పెక్షన్ చేసి ఈఎన్ఎం సంబంధించి అందరి జీఎంలకు తగు సూచనలు చేశారు. సెంట్రల్ వర్క్‌షాప్ జీఎం దామోదర్, సబ్ స్టేషన్ సిబ్బంది డైరెక్టర్‌ను ఘనంగా సన్మానించారు.

## 30లక్షల విలువచేసే మొబైల్ ఫోన్ల రికవరీ

**- బాధితులకు 550 ఫోన్లు అప్పగింత**

**- సిఇఐఆర్ గుర్తింపుతో న్యాయం**

**- ఐడెంటిటి రిజిష్టర్ పోర్టల్ ద్వారా ట్రాక్**

**- సైబర్ క్రైమ్ ఎసిపి శంకర్**

**క్రైమ్ ఖమ్మం, ప్రభాతవార్త ఫిబ్రవరి 12:**

సైబర్ క్రైమ్ సెంట్రల్ బృందం బాధితులు పోగొట్టుకున్న 30లక్షల విలువచేసే మొబైల్ ఫోన్ల రికవరీ చేసి బాధితులకు 550 ఫోన్లు అప్పగించిన సంఘటన వివరాలను సోమవారం సైబర్ క్రైమ్ ఎసిపి శంకర్ పత్రికలకు విడుదల చేశారు. బాధితులు పోగొట్టుకున్న వాటితో పాటు చోరికి గురైన మొబైల్ ఫోన్లను సిఇఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయడంతో సైబర్ బృందం మొబైల్ ఫోన్‌ట్రాక్ చేసిన తర్వాత వాటిని గుర్తించి బాధితులకు న్యాయం జరిగే విధంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. జిల్లా కమీషనర్ సునీల్‌దత్ చేతుల మీదుగా లభ్యమైనటువంటి సెల్‌ఫోన్లను యజమానులకు అప్పగించారు. ఐడెంటిటి రిజిష్టర్ పోర్టల్ ద్వారా ట్రాక్ ద్వారా సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటి రిజిష్టర్ చేసి అట్టి ఫోన్లను బ్లాక్ చేసిన అనంతరం వాటిని ట్రేస్ చేసి నిజమైన లబ్ధిదారులను గుర్తించడంతో వారికి తగిన అవగాహన కల్పించి అందించారు. ఒక్కో మొబైల్ ఫోను రు.1.50 వేల నుండి రు.10వేల విలువ చేసే ఫోన్లను సులభతరంలో ట్రాక్ చేయడం జరిగిందని వివరించారు. ప్రస్తుత జీవనశైలిలో అత్యంత కీలక పరికరం మొబైల్ ఫోన్ కావడంతో ఏదైనా సమాచారం తెలుసుకోవాలన్నా, నగదు లావాదేవీలు చేయాలన్నా మొబైల్ ఫోన్లమీదనే ఆధారపడే ప్రాధాన్యత సంతరించుకుందని పేర్కొన్నారు. అలాంటి మొబైల్ ఫోన్లు ఎక్కడైనా పోగొట్టుకున్న, చోరీకి గురైతే పరిస్థితి ఎలావుంటుందో ఊహించడం కష్టమేనని జిల్లా పోలీస్ యంత్రాగం వెతికిపెట్టడానికి వివిధ రకాల సాంకేతిక అంశాలను ఉపయోగించడం జరిగిందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు రంజిత్‌కుమార్, విజయ్, కానిస్టేబుళ్లు సంతోష్, నాగేంద్రమ్మ పాల్గొన్నారు.